ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు


SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 107 శనివారం 04 - 04 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-
Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 107 Saturday 04 - 04 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

# 2047 నాటికి తెలంగాణను టెక్స్‌టైల్ రాజధానిగా మారుస్తాం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడిదారులకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం హామీ
- తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచమంతా ధరించేలా చేస్తామన్న రేవంత్
- సినిమా పరిశ్రమ అవసరాలను స్థానికంగా తీర్చేలా ప్రోత్సాహం
- నాణ్యమైన పత్తి, మానవ వనరులు రాష్ట్రానికి ప్రధాన బలమని వెల్లడి



**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 03 :**
2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాకు టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఏషియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ 2026లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచంలోని ప్రతి దేశంలో ప్రజలు ధరించేలా చేయాలన్నదే తన ఆశయమని అన్నారు. టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు. పెట్టుబడిదారులకు అవసరమైన భూమి, విద్యుత్, నీరు, రాయితీలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అనుమతులు కూడా వేగంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. "మీకు విజన్ ఉంటే, మీకు సరైన భాగస్వాములం మేమే. కలిసికట్టుగా - మిగతా 2 లో

## కేరళలో రేవంత్ రెడ్డి ప్రచారంపై విమర్శలు గుప్పించిన కిషన్ రెడ్డి



- కేరళలో రేవంత్ రెడ్డి గొప్పలు పలికారన్న కిషన్ రెడ్డి
- బీజేపీపై అక్కడ తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం
- తెలంగాణకు ఏం చేశారని కేరళ వెళ్లి ప్రచారం చేశారని నిలదీత

**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 03 :**
ఆరు గ్యారెంటీల విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారం సందర్భంగా గొప్పలు పలికారని, మున్ముందు తెలంగాణలోనూ ఇదే తరహా మాటలు చెప్పే ప్రమాదం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇటీవల రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొని, బీజేపీపై విమర్శలు గుప్పించారు. అదే సమయంలో తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డి స్పందిస్తూ, - మిగతా 2 లో


2 లో

## పార్టీ క్లోజ్...
## ఆ పార్టీ రోడ్డున పడింది

- పీసీసీ మహేశ్ గౌడ్
- రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీనే నమ్ముతున్నారన్న మహేశ్ గౌడ్
- కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని వ్యాఖ్య
- బీజేపీ దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుతోందని విమర్శ

# ఏడేళ్ల తర్వాత ఇండియాకు ఇరాన్ చమురు

- కానీ చివరి నిమిషంలో ట్విస్ట్!
- ఏడేళ్ల తర్వాత భారత్‌కు వస్తున్న ఇరాన్ ఆయిల్ ట్యాంకర్ చైనాకు దారి మళ్లింపు
- గుజరాత్‌లోని వాడినార్‌కు బదులుగా చైనా వైపు మారిన నౌక మార్గం
- చెల్లింపుల్లో తలెత్తిన సమస్యలే కారణమని నిపుణుల అంచనా
- అమెరికా ఆంక్షల సడలింపు నేపథ్యంలో చమురు కొనుగోలుకు భారత్ ప్రయత్నం


2 లో

## అమిత్ షా హెలికాప్టర్‌లో
# సాంకేతిక లోపం



- అమిత్ షా అసోం పర్యటనకు అంతరాయం
- హెలికాప్టర్ లో సాంకేతిక లోపం వల్ల గోలక్‌గంజ్ పర్యటన రద్దు
- మొబైల్ ఫోన్ ద్వారా సభను ఉద్దేశించి ప్రసంగించిన అమిత్ షా

**వార్త సంధ్య, ఢిల్లీ, ఏప్రిల్ 03 :**
కేంద్ర హోం మంత్రి అమిత్ షా అసోం పర్యటనలో ఊహించని అంతరాయం ఏర్పడింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ప్రయాణించాల్సిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ధుబ్రీ జిల్లా గోలక్‌గంజ్ పర్యటన రద్దయింది. పర్యటన - మిగతా 2 లో

# మాపై వివక్ష చూపారు

- ఉపరాష్ట్రపతికి వైసీపీ ఎంపీల ఫిర్యాదు
- అమరావతికి చట్టబద్ధత బిల్లును ఆమోదించిన పార్లమెంట్
- రాజ్యసభలో తమకు 5 నిమిషాల సమయం మాత్రమే ఇచ్చారన్న వైసీపీ ఎంపీలు
- అమరావతి రైతులకు జరిగే న్యాయంపై బిల్లులో స్పష్టత లేదని విమర్శ



**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 03 :**
రాజధాని అమరావతి బిల్లుపై పార్లమెంట్‌లో జరిగిన చర్చలో తమకు సరైన ప్రాతినిధ్యం కల్పించలేదని వైసీపీ ఎంపీలు ఆరోపించారు. రాజ్యసభలో తమ పార్టీకి ఏడుగురు ఎంపీలు ఉన్నప్పటికీ, కేవలం 5 నిమిషాలు మాత్రమే సమయం ఇచ్చారని వారు ఉపరాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. అదే సమయంలో కేవలం ఇద్దరు ఎంపీలు ఉన్న తెలుగుదేశం పార్టీకి మాత్రం 20 నిమిషాల సమయం కేటాయించడాన్ని వారు తప్పుబట్టారు. తాము అమరావతికి వ్యతిరేకం కాదని, కానీ తమపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం - మిగతా 2 లో

## చైనా భారీ రాకెట్ ప్రయోగం విఫలం

- స్పేస్ ఎక్స్ 'ఫాల్కన్9'కు పోటీగా చైనా భారీ రాకెట్ ప్రయోగం విఫలం
- వాణిజ్య అంతరిక్ష పరిశోధన ప్రయోగాల్లో చైనాకు గట్టి ఎదురుదెబ్బ
- సాంకేతిక లోపం కారణంగా నింగిలోకి దూసుకెళ్లిన కొన్ని నిమిషాల్లో విఫలం


2 లో..


# మీడియా ప్రతినిధులకు స్వయంగా స్వీట్లు పంచిపెట్టిన సీఎం

- మీడియా సమావేశంలో స్వయంగా స్వీట్లు పంచిన సీఎం చంద్రబాబు
- అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటులో బిల్లులకు ఆమోదం
- ఉండవల్లిలో మీడియా సమావేశం నిర్వహించి హర్షం వ్యక్తం చేసిన చంద్రబాబు
- సంతోషంతో మీడియా ప్రతినిధులకు స్వయంగా స్వీట్లు పంచిపెట్టిన సీఎం
- వైసీపీ వైఖరిని తప్పుబడుతూ కూటమి నిబద్ధతను చాటిన ముఖ్యమంత్రి
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న చంద్రబాబు స్వీట్లు పంచుతున్న వీడియోలు



**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 03 :**
ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఉభయసభల్లో బిల్లులు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన ఉండవల్లిలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తన సంతోషాన్ని పంచుకుంటూ, సమావేశానికి హాజరైన మీడియా ప్రతినిధులకు స్వయంగా స్వీట్లు పంచిపెట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శుక్రవారం ఉండవల్లిలో మీడియాతో మాట్లాడిన చంద్రబాబు, అమరావతి విషయంలో కూటమి ప్రభుత్వ నిబద్ధతను మరోసారి స్పష్టం చేశారు. రాజధాని విషయంలో గత వైసీపీ ప్రభుత్వం అనుసరించిన వైఖరిని ఆయన తీవ్రంగా - మిగతా 2 లో

# వాళ్లు నాశనం చేశారు... మేము శాసనం చేశాం



- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏపీ ప్రజలకు ద్రోహం చేసిన ఏకైక పార్టీ వైసీపీ అంటూ చంద్రబాబు విమర్శలు
- 11 సీట్లకు పరిమితమైనా వైసీపీకి బుద్ధి రాలేదని మండిపాటు
- తెలంగాణకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని వ్యాఖ్య
- అమరావతి బిల్లు ఆమోదంపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం
- అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం వల్ల మనకు గుర్తింపు, గౌరవం దక్కిందని రాజధాని ఉంటేనే ఏపీకి భవిష్యత్ ఉంటుందని వెల్లడి

**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 03 :**
దేవతల రాజధాని పేరైన అమరావతిని పలకడం ఇష్టం లేకే మావిగన్ అనే పేరు జగన్ తెరపైకి తెచ్చారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. హిందూమతంపై ద్వేషంతో తిరుమల శ్రీవారికి అపచారం తలపెట్టిన వారు అమరావతి పేరు పలకటానికి ఇష్టపడతారా అని ప్రశ్నించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడుతూ ఒంటిమిట్టలో శ్రీరామకల్యాణంలో పాల్గొన్న సమయంలో లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిందని గుర్తుచేశారు. రాజ్యసభలో బిల్లు పాస్ అయిన వేళ పోలవరం డయాఫ్రామ్ వాల్ కూడా పూర్తి అయ్యిందని తెలిపారు. ఇంత జరుగుతున్నా వైఎస్సార్సీపీ నేతలు అహంకారం ప్రదర్శిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉభయ సభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందితే ఓర్వలేక పోతున్నారన్నారు. ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని ఏమిటని చంద్రబాబు - మిగతా 2 లో

# సంపాదకీయం

## తెలుగు గుండెల్లో వెలుగురేఖ పాపన్న



'ఊరు కొడితేనేమి ఫలం... పల్లె కొడితేనేమి ఫలం.. కొడితే బందర్ బస్తీలు కొట్టాలే.. మైసూరు కొట్టాలే, నెల్లూరు నేలాలే, గోల్కొండ కోట కొట్టాలే...' ఇదీ సర్వాయి పాపన్న దృక్పథం. కల్లుగీత కత్తిని రాజ్యాధికార స్థాపన రణానికి చూపుడు కత్తిగా ముందుకు సాగిన సాహసికుడు పాపన్న, అతి సామాన్య గౌడ్ కల్లుగీత వృత్తిదారుడు.వరంగల్ జిల్లా జనగామకు దగ్గర్లో ఉన్న ఓ ఊరు నుంచి గోల్కొండ కోటను జయించిన వీరుడు పాపన్న. 1687 నుంచి 1724 వరకూ 37 ఏళ్ల పాటూ మొఘల్ సర్కారును, సేనలను గడగడలాడించిన ఆ వీరుడు తాటికొండ, ఖిలాషాపూర్ కేంద్రా లుగా యుద్ధం కొనసాగించాడు. సాధా రణంగా కోటల్ని కట్టేది రాజులు, మహారాజులు, సమ్రాట్టులు, చక్రవర్తులు. కానీ కల్లు గీసేవాడు కట్టిన కోటలు ఇవి.పుట్టింది 1650లో కల్లుగీత కుటుంబంలో. మొఘల్‌ల అరాచకాలను, విద్వేష దాడులను చూసి పాపన్న లావాలా మరిగిపోయేవాడు. బడుగుల సేనకు ప్రాణం పోశాడు. పన్నెండు మంది బహుజన మిత్రులతో మొదలైన పాపన్న సేన పన్నెండు వేలకు పెరిగింది. రెడ్లు, బ్రాహ్మణులు, వెలమలు అన్న తేడా లేకుండా కులమతాలకతీతంగా అందరూ పాపన్న సేనలో చేరారు. "అదిగో పాపన్న వస్తావుంటే కుందేళ్లు కూర్చుండబడెను, లేడిపిల్లలూ లేవలేవు, పసిబిడ్డలు పాలు తాగరు, నక్కలు సింహాలు తొక్కబడును" అదీ పాపన్న శౌర్యం.మొఘలుల పన్ను వసూలును, దౌర్జన్యాన్ని పాపన్న సవాలు చేశాడు. నవాబులు, జమీందార్లపై దాడులు చేసి, కోటల్ని కొల్లగొట్టాడు. ఆ డబ్బును గ్రామాల్లో పంచేవాడు. ఎల్లమ్మ, మైసమ్మ, పోచమ్మ గుడులు, గోపురాలు కట్టాడు. ఆ రోజుల్లోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశాడు. మొఘల్ నిరంకుశత్వ పాదాల కింద నలుగుతున్న ప్రజాధర్మాన్ని పునరుద్ధరించాడు. నల్లగొండలో భువనగిరి, వరంగల్లులో తాటికొండ, కొలనుపాక, చేర్యాల, కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్‌లలో కోటలు కట్టించాడు. 1675లో సర్వాయిపేట గ్రామాన్ని ఏర్పాటు చేశాడు. అక్కడ ఒక కోటను కట్టించాడు. అయితే అలాంటి వీరుడి రాజధాని ఖిలాషాపూర్. ఇక్కడి కోటలు అన్నీ కూడా శత్రు దుర్భేద్యమైనవి. చుట్టూ ఉన్న కొండలు కోటకు తొలి రక్షణ కవచంలా నిలిచాయి. కోటలలో నాలుగు పెద్ద బురుజులు, పలు ద్వారాలున్నాయి. ఆ ద్వారాలన్నీ కూడా ఏనుగుల వంటి పెద్ద జంతువులు రావడానికి వీల్లేకుండా చిన్న చిన్నగా ఉన్నాయి. శత్రువుపై తుపాకులు గురిపెట్టేందుకు ఏర్పాట్లున్నాయి. దొంగ దెబ్బ తీసేందుకు మలుపులు, ఇరుకు సందులు ఉన్నాయి. అవసరమైతే పారిపోయేందుకు మూడు సొరంగాలున్నాయి. ఒకటి తాటికొండ కోటకు, మరొకటి నాంచారి బావికి ఉన్నాయి. మూడో సొరంగం ఎక్కడికి వెళ్తుందన్నది ఎవరికీ తెలియదు. ఈ కోట గోడలు, బురుజులు, ద్వారాలూ, లోపలి నిర్మాణాలు పాపన్న గౌడ్ వ్యూహ నైపుణ్యానికి నిలువెత్తు నిదర్శనాలు. ఈ కట్టడం అతని యుద్ధతంత్రం ఎలాంటిదో తెలియజేస్తోంది.కాకతీయులు, ముసునూరి నాయకులు, రెడ్డిరాజుల స్వాతంత్ర్య పతాకాలు మురికిపట్టి, చిరిగిపోయి, తెలుగు గుండెపై మొఘల్ జెండా నాటుకుపోయిన చీకటి రోజుల్లో.. వెలుగు రేఖ సర్వాయి పాపన్న. ఓరుగల్లు, నల్లగొండలు కలిసే చోట రైతుల పొలాలు ఎండిపోకుండా చెరువులు తవ్వించాడు. చెక్‌డ్యామ్‌లు కట్టించాడు. గ్రామీణుడికి బువ్వ దక్కాలన్న తాపత్రయం పాపన్న జీవితమంతా కనిపిస్తుంది. పాపన్న ఓరుగల్లు నేలలో పుట్టిన వీరుడే కావచ్చు. కానీ తెలుగు, కన్నడ నేలలను విముక్తం చేయాలన్న కల ఆయన కళ్లలో సదా మెదలాడేది. ధూల్మిట్ట గ్రామంలో ఉన్న వీరశిల మీద పాపన్న గురించిన శాసనంలో ఇలా రాసి ఉంది "బండి పోతగౌడ/ షాపుర్ ఖిలా పులిగౌడ/ యేబదిరొడ్డి షర్వారాయుడ/ సౌదరు పాపడు.." అని. ఆ శాసనంపై, శత్రువును వలపన్ని బంధించే పాపడి వ్యూహానికి ప్రతీకగా సాలెపురుగు, పరాక్రమానికి ప్రతీకగా సింహం, రాజ్యమేలిన కారణంగా రాజలాంఛనంగా ఛత్రం ఉంటాయి.మొఘల్ సుల్తాన్ బహదూర్ షా మాయోపాయంతో తాటికొండ, ఖిలాషాపూర్ కోటలపై దాడి చేశాడు. పాపన్న దాన్ని తిప్పికొట్టడమేగాక అటు ఓరుగల్లు, ఇటు గోల్కొండ కోటలపై దాడి చేసి వాటిని జయించాడు, మొఘలుల్ని మట్టి కరిపించాడు. పలు రోజులు యుద్ధం సాగింది. అందరినీ దునుమాడాడు, చివరికి పోరాడుతూనే యుద్ధభూమిలో పాపన్న ప్రాణం వదిలాడు. తాటికొండ, ఖిలాషాపూర్ కోటలను చూడండి. అక్కడ పాపన్న విగ్రహాలు ఉంటాయి. కోట అంతా కలయతిరిగాక ఒక్క నిమిషం ఆ విగ్రహం ముందు నిలబడండి. మన నేలను తిరిగిన మన పాపన్నను మదినిండా తలచుకోండి.

## మూపై వివక్ష చూపారు

**మొదటిపేజీ తరువాయి** - చేస్తున్నారని వైసీపీ ఎంపీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లులో రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు జరిగే న్యాయంపై ఎటువంటి స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. గుంటూరు - మచిలీపట్నం కారిడార్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలని జగన్ కోరిన విషయాన్ని వారు ఉపరాష్ట్రపతికి వివరించారు.చట్టసభల్లో తమ గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని, సంఖ్యాబలం ఉన్న పార్టీలకు తగిన సమయం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. రాజధాని విషయంలో తాము సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

## మీడియా ప్రతినిధులకు స్వయంగా స్వీట్లు పంచిపెట్టిన సీఎం

**మొదటిపేజీ తరువాయి** - విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రెస్ మీట్ సందర్భంగా చంద్రబాబు ఒక స్వీట్ బాక్స్‌ను చేతిలోకి తీసుకుని, అక్కడున్న ప్రతి జర్నలిస్టు వద్దకు స్వయంగా వెళ్లి మిఠాయిలు అందించారు. వారితో కలిసి తన ఆనందాన్ని పంచుకున్నారు.ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి సాధారణంగా అందరితో కలిసిపోయి స్వీట్లు పంచడం అక్కడున్న వారిని ఆశ్చర్యపరిచింది. ముఖ్యమంత్రి తమ వద్దకు వచ్చి స్వీట్ అందించడంతో మీడియా ప్రతినిధులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్నాయి.

## అమిత్ షా హెలికాప్టర్ లో సాంకేతిక లోపం

**మొదటిపేజీ తరువాయి** - రద్దయినప్పటికీ, సభా ప్రాంగణానికి భారీగా తరలివచ్చిన కార్యకర్తలను నిరాశపరచకుండా అమిత్ షా ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. మొబైల్ ఫోన్ ద్వారా సభను ఉద్దేశించి ప్రసంగించారు. సాంకేతిక లోపం వల్ల తాను భౌతికంగా హాజరుకాలేకపోతున్నానని, ఇందుకు చింతిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. అసోం అభివృద్ధి పట్ల తన నిబద్ధత ఎప్పటికీ కొనసాగుతుందని, బీజేపీ అభ్యర్థి అశ్విని రాయ్ సర్కార్ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.హెలికాప్టర్ లోపాన్ని సరిదిద్దిన తర్వాత లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ఆయన తన తదుపరి ఎన్నికల పర్యటనలను కొనసాగించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## చైనా భారీ రాకెట్ ప్రయోగం విఫలం


**మొదటిపేజీ తరువాయి** - చైనా సొంతంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన రాకెట్ ప్రయోగం విఫలమైంది. దీనితో వాణిజ్య అంతరిక్ష పరిశోధన ప్రయోగాల్లో చైనాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రైవేటుగా అభివృద్ధి చేసిన శక్తిమంతమైన తియాన్‌లాంగ్-3 ప్రయోగం సాంకేతిక లోపం కారణంగా విఫలమైంది. ఇది నిర్దేశిత కక్ష్యలోకి వెళ్లలేకపోయినట్లు సంబంధిత సంస్థ తెలిపింది.బీజింగ్‌కు చెందిన స్పేస్ పయనీర్ అనే ప్రైవేటు సంస్థ 'స్పేస్ ఎక్స్' ఫాల్కన్9కు పోటీగా ఈ భారీ రాకెట్‌ను అభివద్ధి చేసింది. దీనిని ఈరోజు డాంగ్‌ఫెంగ్ కమర్షియల్ ఏరోస్పేస్ ఇన్నోవేషన్ కేంద్రం నుంచి ప్రయోగించగా, నింగిలోకి దూసుకెళ్లిన కొన్ని నిమిషాల్లోనే విఫలమైంది. ఇది ఫెయిల్ కావడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు స్పేస్ పయనీర్ వెల్లడించింది. తదుపరి మిషన్ విజయవంతమయ్యేలా కృషి చేస్తామని తెలిపింది.

## 2047 నాటికి తెలంగాణను టెక్స్‌టైల్ రాజధానిగా మారుస్తాం

**మొదటిపేజీ తరువాయి** - ప్రపంచాన్ని మార్చగల టెక్స్‌టైల్ వ్యవస్థను నిర్మిద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ వస్త్రాలకు ఘనమైన చరిత్ర ఉందని, పోచంపల్లి ఇక్కత్, గద్వాల చీరల నుంచి వరంగల్ దర్రీల వరకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని సీఎం గుర్తుచేశారు. దేశంలోనే అత్యధికంగా నాణ్యమైన పత్తిని ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని తెలిపారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అందుబాటులో ఉందని వివరించారు.హైదరాబాద్ ఫిల్మ్ ప్రొడక్షన్‌కు హబ్‌గా మారుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలు ఏర్పాటు చేస్తున్నాయని సీఎం అన్నారు. బాలీవుడ్‌తో పాటు ఇప్పుడు హాలీవుడ్ కూడా హైదరాబాద్ వైపు చూస్తోందని, సినిమా పరిశ్రమ ఫ్యాషన్ అవసరాలను స్థానికంగానే తీర్చేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తామని, యువతకు, ముఖ్యంగా మహిళలకు నైపుణ్య శిక్షణ ఇస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## వాళ్లు నాశనం చేశారు... మేము శాసనం చేశాం

**మొదటిపేజీ తరువాయి** - ప్రశ్నించారు. పార్లమెంటు ఓ చట్టం చేస్తే దానిని అమలు చేయాల్సిన రాజకీయ పార్టీలు నా ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తామంటే ఎలా అని నిలదీశారు. దేశమంతా ఆంధ్రప్రదేశ్‌కు మద్దతు పలికి అమరావతి నిర్మాణం కావాలని, దేశాభివృద్ధికి దోహదం చేయాలని సంఘీభావం తెలియచేశారన్న సీఎం వారందరినీ తప్పుపట్టేలా వైఎస్సార్సీపీ వింత ప్రవర్తన ఉందని విమర్శించారు.రాజధానిపై కుట్రలు చేసిన వ్యక్తిని, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వ్యక్తిని నియంత అనాలా లేక ఏమనాలో తెలియడం లేదని విమర్శించారు. వైఎస్సార్సీపీ తిక్కకు పరిష్కారం ఏమిటో తనకు అర్థం కావట్లేదని ఎద్దేవా చేశారు. ప్లాన్ ఏ మూడు ముక్కలాటైతే, ప్లాన్ బీ మావిగన్ అనే మనస్తత్వం ఎవరికీ అంతుబట్టట్లేదని మండిపడ్డారు. కొందరు సైకో అంటుంటే ఇంకొందరు ఇంకేదో అంటున్నారని దుయ్యబట్టారు. తెలుగుజాతి ఉనికి లేకుండా చేయాలని విషం కక్కటం నీచమని ధ్వజమెత్తారు. చరిత్ర ఎప్పటికీ వారిని క్షమించదన్నారు. 9 నగరాలుగా అమరావతిని నిర్మించాలని ప్రణాళికలు చేశామన్న చంద్రబాబు 4 ఆఫీసు భవనాలు నిర్మించేస్తే రాజధాని అయిపోదని స్పష్టం చేశారు.నెర్వ్ సెంటర్‌గా అమరావతి: విద్య, ఉద్యోగం, విజ్ఞానం లాంటి అంశాలకు నెర్వ్ సెంటర్‌గా అమరావతి మారుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతి అభివృద్ధితోపాటు విశాఖ, తిరుపతి లాంటి ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మౌలిక సదుపాయాల నిర్మాణం పూర్తయితే అభివృద్ధి ఆటోపైలట్‌గా జరిగిపోతుందన్నారు. ప్రపంచంలోని వేర్వేరు ప్రాజెక్టులు ఈ మోడల్‌లోనే అభివృద్ధి అయ్యాయని తెలిపారు. 2029లో మళ్లీ ప్రధాని మోదీతో ఈ ప్రాజెక్టులన్నీ ప్రారంభింపచేస్తామన్నారు. అమరావతి అజేయం, శాశ్వతం, అన్ స్టాపబుల్ దీనికి అడ్డంకి కలిగించాలని చూస్తే వారివి పగటి కలలుగానే మిగిలిపోతాయని సీఎం స్పష్టం చేశారు.దేశానికి అమరావతి ప్రైడ్‌గా నిలుస్తుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన తొలి రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందన్నారు. అందుకే



అమరావతి తీర్మానం పెట్టి పార్లమెంటుకు పంపితే దానికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని వివరించారు. బ్లూ, గ్రీన్ సిటీగా, అధునాతన నగరంగా అమరావతిని తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేశామన్నారు. రహదారులు, విద్యుత్ కోసం డక్ట్‌లు, క్లీన్ అండ్ గ్రీన్ విధానంలో చేపట్టామన్నారు. 1,307 ఎకరాలను 113 సంస్థలకు రాజధానిలో భూములు కేటాయించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.తెలంగాణకు మేము వ్యతిరేకం కాదు: రాష్ట్ర విభజన నాటి కష్టాలను చంద్రబాబు గుర్తుచేశారు. తెలంగాణకు తాము వ్యతిరేకం కాదని మొదటి నుంచీ చెప్తున్నానని ఆ రాష్ట్రానికి నష్టం కలగాలని ఎప్పుడూ కోరుకోనని తేల్చిచెప్పారు. తెలంగాణకు హైదరాబాద్ ఉందన్న సీఎం మనకి అలాంటి నగరం కావాలని ఒక సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. అన్ని ప్రాంతాలకు మధ్యలో అమరావతి ఉందని తెలిపారు. అమరావతి కి అటు 12, ఇటు 12 పార్లమెంట్ స్థానాల మధ్యలో ఉందన్నారు. అమరావతి పేరుకి ప్రదేశానికి ఒక చరిత్ర ఉందని గుర్తుచేశారు.అమరావతిని వ్యతిరేకించినా గత పాలకులు గతిలేని పరిస్థితిలో ఇక్కడి నుంచే పాలన సాగించారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. భూములు ఇచ్చిన వారంతా సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతోనే అమరావతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. శంషాబాద్‌లో భూములు ఇచ్చిన వారంతా కోటీశ్వరులు అయ్యారని గుర్తుచేశారు. నాలెడ్జి ఎకానమీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు వేసిన పునాదుల వల్ల మోస్ట్ లివబుల్ సిటిగా అది మారిందన్నారు. వైఎస్సార్సీపీ వాళ్లు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉన్నారని మండిపడ్డారు.నేను కూడా స్వీట్ తింటా: అమరావతిని వైఎస్సార్సీపీ నాశనం చేస్తే తాము శాసనం చేశామని సీఎం తెలిపారు. ఉభయసభల్లో అమరావతికి చట్టబద్ధత లభించటం ప్రజా విజయమన్నారు. అమరావతికి చట్టబద్ధత లభించినందుకు మీడియా ప్రతినిధులందరికీ స్వయంగా స్వీట్లు పంచారు. ఆనందంలో ఇవాళ తాను కూడా స్వీట్ తింటానంటూ చంద్రబాబు రుచి చూశారు. రాష్ట్రం, దేశం నాశనమైనా పర్లేదు తమకు స్వార్ధ రాజకీయమే ముఖ్యం అన్నట్లు వైఎస్సార్సీపీ వ్యవహరించిందని ధ్వజమెత్తారు.అమరావతి అడుగు పడిన సమయంలోనే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారని దుయ్యబట్టారు. అమరావతిపై వ్యతిరేకతతో ప్రపంచబ్యాంకుకు కూడా లేఖలు రాయడం సహా అరాచకం సృష్టించే ప్రయత్నించారని విమర్శించారు. అమరావతిని ఎడారి, శ్మశానం అనడంతో పాటు భూకంపాలు వస్తాయని తప్పుడు ప్రచారం చేశారని ఆక్షేపించారు. ఎన్ని విధాలా రాజధానిని నష్టపరచాలో అంతా చేశారని ఇప్పటికీ చేస్తునే ఉన్నారని ధ్వజమెత్తారు.

## ఏడేళ్ల తర్వాత ఇండియాకు ఇరాన్ చమురు

**మొదటిపేజీ తరువాయి** - దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ఇరాన్ నుంచి ముడిచమురుతో భారత్‌కు వస్తున్న ఓ ట్యాంకర్, చివరి నిమిషంలో తన గమ్యాన్ని చైనాకు మార్చుకుంది. చెల్లింపులకు సంబంధించిన సమస్యల కారణంగానే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.వివరాల్లోకి వెళితే... అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్న 'పింగ్ షున్' అనే నౌక.. ఇరాన్ ముడి చమురుతో గుజరాత్‌లోని వాడినార్ ఓడరేవుకు రావాల్సి ఉంది. అయితే, ప్రయాణ మధ్యంలో తన మార్గాన్ని మార్చుకుని, ప్రస్తుతం చైనాలోని డాంగింగ్ రేవుకు వెళుతున్నట్లు షిప్-ట్రాకింగ్ సంస్థ కెప్లర్ వెల్లడించింది. ఈ నెల 4 నాటికి ఈ నౌక వాడినార్‌కు చేరుకోవాల్సి ఉండగా ఈ మార్పు జరిగింది.చెల్లింపుల విషయంలో నిబంధనలు కఠినతరం కావడమే ఇందుకు ప్రధాన కారణమని కెప్లర్ విశ్లేషకుడు సుమిత్ రిటోలియా అభిప్రాయపడ్డారు. గతంలో మాదిరిగా 30-60 రోజుల క్రెడిట్ కాకుండా, ఇప్పుడు వెంటనే డబ్బు చెల్లించాలని అమ్మకందారులు కోరుతున్నట్లు సమాచారం. ఈ నౌకలో సుమారు 6 లక్షల బ్యారెళ్ల ముడి చమురు ఉన్నట్లు అంచనా.ఇరాన్‌పై అమెరికా ఇటీవల ఆంక్షలను తాత్కాలికంగా సడలించడంతో భారత రిఫైనరీలు అక్కడి నుంచి చమురు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపాయి. ఈ నేపథ్యంలోనే 'పింగ్ షున్' నౌక భారత్‌కు బయలుదేరింది. ఒకప్పుడు భారత్, ఇరాన్ నుంచి అత్యధికంగా చమురు దిగుమతి చేసుకునేది. అయితే,



2019 మే నుంచి అమెరికా ఆంక్షల కారణంగా దిగుమతులు పూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పుడు మళ్లీ మొదలవుతాయనుకున్న ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లయింది.

## కేరళలో రేవంత్ రెడ్డి ప్రచారంపై విమర్శలు గుప్పించిన కిషన్ రెడ్డి



**మొదటిపేజీ తరువాయి** - కేరళ ఎన్నికల ప్రచారంలో బీజేపీపై ముఖ్యమంత్రి తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. కానీ రెండున్నరేళ్లు కావొస్తున్నా ఎన్ని హామీలు నెరవేర్చిందో చెప్పాలని నిలదీశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఏం చేశారని రేవంత్ రెడ్డి కేరళకు వెళ్లి గొప్పలు చెప్పుకుంటున్నారని ప్రశ్నించారు.తెలంగాణ వచ్చాక పదేళ్ల పాటు కేసీఆర్ ప్రజలను మోసం చేస్తే, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పని చేస్తున్నారని ఆరోపించారు. బీసీలకు ఏదో చేశామని కాంగ్రెస్ పార్టీ చెబుతోందని, అదేమిటో చెప్పాలని ప్రశ్నించారు. హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు.

## పార్టీ క్లోజ్... ఆ పార్టీ రోడ్డున పడింది




**మొదటిపేజీ తరువాయి** - తెలంగాణలో బీఆర్ఎస్ తన ఉనికిని కోల్పోయిందని, బీజేపీకి ఇక్కడ స్థానం లేదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు కాంగ్రెస్‌నే నమ్ముతున్నారని, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ పతనం ప్రారంభమైందని మహేశ్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత సొంతంగా వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందని చెప్పారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని, దీనివల్ల అంతర్గత కలహాలు తారాస్థాయికి చేరుకున్నాయని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు.ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుతోందని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. అందుకే ఆ పార్టీని ప్రజలు దూరం పెడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని ధీమా వ్యక్తం చేశారు. "ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో మాకు 100 సీట్లు రావడం ఖాయం" అని ఆయన జోస్యం చెప్పారు.

## భూ సమస్యలకు ఇక చెల్లు

**ఇక ఒకే గొడుగు కిందకు భూమి సర్వే, రిజిస్ట్రేషన్, రికార్డుల నిర్వహణ**

**రెవెన్యూశాఖలో కొత్త శకానికి కాంగ్రెస్ సర్కార్ నాంది**

**భూ సమస్యల పరిష్కారానికి సమీకృత భూభారతి పోర్టల్**

**రైతులకు భరోసా, భద్రత కల్పించేందుకే తెచ్చామన్న సర్కార్**

**రంగారెడ్డి జిల్లాలో పోర్టల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి**

రెవెన్యూ వ్యవస్థలో కీలకమైన మార్పు మొదలైంది. భూమి సర్వే, రిజిస్ట్రేషన్, రికార్డుల నిర్వహణ ఇప్పటి వరకు మూడు వేర్వేరు శాఖల్లో ఉన్న సేవలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తెచ్చే సమీకృత భూ భారతి పోర్టల్‌కు తొలి అడుగు పడింది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మిఠాయిపల్లి గ్రామంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ పోర్టల్‌కు లాంఛనంగా శ్రీకారం చుట్టారు.ఇకపై క్షేత్ర స్థాయిలో భూమికి, రికార్డుల్లోని సమాచారానికి సరిపోలితేనే భూ భారతి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేస్తారు. పట్టా పాసు పుస్తకంతో పాటు భూధార్ నంబరును కేటాయిస్తారు. భవిష్యత్‌లో ఆ భూమి సర్వే సంఖ్యలు, విస్తీర్ణం మార్చడం లాంటి వాటికి ఆస్కారమే ఉండదు. పకడ్బందీగా భూముల వ్యవస్థను తీర్చిదిద్దేందుకు రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు, ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కోస్గి ఈ ఐదు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైంది.

**సాగు భూముల రిజిస్ట్రేషన్‌కు భూ సర్వే తప్పనిసరి :** 2020 నవంబర్ రెండో తేదీ నుంచి అమల్లోకి వచ్చిన ధరణి పోర్టల్‌లో ఏ సమాచారం ఉంటే ఆ మేరకు రిజిస్ట్రేషన్ చేయడంతో క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున సమస్యలు ఉత్పన్నమయ్యాయి. వీటన్నింటినీ సరి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌ను తీసుకొచ్చింది.




సర్వే, రిజిస్ట్రేషన్, రెవెన్యూ విభాగాలను ఒకే పోర్టల్ కిందకు తీసుకొచ్చింది. సర్వే వివరాలు, స్టాంపులు-రిజిస్ట్రేషన్ శాఖ వద్ద ఉన్న వివరాలు, రెవెన్యూ శాఖ రికార్డుల్లోని వివరాలు ఈ పోర్టల్‌లో అందుబాటులో ఉంటాయి. సాగు భూముల రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకుంటే ఇకపై భూమి సర్వే తప్పనిసరి. అనంతరం రెవెన్యూ శాఖ రైతుకు సర్వే పటం జారీ చేస్తుంది. దాని ఆధారంగా భూ భారతి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్-మ్యుటేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి. క్షేత్రస్థాయిలో ఎంత భూమి ఉంటే అంత భూమికే రిజిస్ట్రేషన్ చేస్తారు.రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం మిఠాయిపల్లిలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్‌ను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. 45 రోజుల పాటు అమలు చేసి, మార్పు చేర్పులపై పరిశీలన చేస్తామని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి పోర్టల్‌లో సేవలు సత్వరంగా లభిస్తాయన్న మంత్రి రైతు స్మార్ట్‌ఫోన్‌తో ఇంటి నుంచే లాగిన్ అయి అన్ని సేవలు పొందవచ్చని వివరించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ కారణంగా రాష్ట్రంలో 9 లక్షల 52 వేల సాదాబైనామా దరఖాస్తులు ఇప్పటికీ పరిష్కారం కాకుండా నలిగిపోతున్నాయి. ఈ సమస్య పరిష్కారం కోసం వారం కిందట భూభారతిలో సవరణ చేస్తూ జీవో జారీ చేశాం. సాగు చేస్తూ ఆధీనంలో ఉన్న వ్యక్తి వద్ద కన్సెంట్ తీసుకుని ఆ భూమి పట్టాను ఖరారు చేయడానికి అనుమతి ఇచ్చే ఈ జీవో సాదాబైనామా బాధితులకు కొత్త ఆశాకిరణంగా మారింది. అంతేగాక గతంలో గ్రామంగా ఉండి ఇప్పుడు మున్సిపాలిటీగా మారిన ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి కూడా సాదాబైనామా సదుపాయం వర్తించేలా చేస్తాం. - మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ప్రతి సర్వే నంబర్‌కు భూధార్ నంబర్ :** ఆధార్ తరహాలో భూధార్ నంబర్ ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేకమైన డిజిటల్ గుర్తింపు ఇవ్వనున్నారు. భూమి ఎవరి పేర ఉంది, ఎంత విస్తీర్ణం, హద్దుల వివరాలన్నీ ఒకే చోట కనిపిస్తాయి. ప్రతి మండలానికి 4 నుంచి ఆరుగురు లైసెన్స్ సర్వేయర్లను నియమించారు. భూధార్ నంబర్, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, జీఎన్ఎస్ఎస్ రోవర్లతో భూ వ్యవహారాలు మరింత పారదర్శకంగా, జవాబుదారీగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## జై స్వరాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా భీమ్ రాజ్



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 3 :** రంగారెడ్డి జిల్లా జై స్వరాజ్ పార్టీ ఇంచార్జిగా మలికి భీమ్ రాజ్ ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ నియమించారు. హైదరాబాద్లో శుక్రవారం జరిగిన పార్టీ సమావేశంలో భీమ్ రాజ్ ను జై స్వరాజ్ పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. భీమ్ రాజ్ కు రంగారెడ్డి జిల్లాలో ఉన్న పరిచయాలతో పాటు గత రాజకీయ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. నియమిత కాలంలో జిల్లాలోని అన్ని మండల పార్టీ కమిటీలు వేయడంతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ కార్యాచరణ చేపట్టాలని కేఎస్ఆర్ గౌడ ఈ సందర్భంగా భీమ్ రాజ్ ను ఆదేశించారు. ఇదే క్రమంలో జిల్లా కమిటీని ప్రకటిస్తామని ఆయన చెప్పారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం ఎట్లా ఎర్రవల్లి గ్రామానికి చెందిన భీమ్ రాజ్ జై స్వరాజ్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు . ఈ సందర్భంగా భీమ్ రాజ్ మాట్లాడుతూ తనకు పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ ఇచ్చిన బాధ్యతలు నిర్వహిస్తూ, జిల్లాలో పార్టీ నిర్మాణ కార్యక్రమాలు చేడుతానని అన్నారు. పార్టీ నియమాలు పాటించడంతో పాటు క్రమ శిక్షణతో ఉంటానని ఆయన తెలిపారు. తక్షణమే పార్టీ నిర్మాణ కార్యక్రమాలు చేపడుతానని పార్టీ అధినేతతో భీమ్ రాజ్ అన్నారు. అలాగే తనకు జిల్లా ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వడంలో సహకరించిన పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జ్యోతిరావు పూలే జయంతి ఏర్పాట్లపై చర్చ



**దుబ్బాక ప్రతినిధి మార్చి ఏప్రిల్ 3(వార్త సంధ్య ) :** ఏప్రిల్ 11న నిర్వహించనున్న మహానేత జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పెద్ద చీకోడ్ గ్రామంలో ఏర్పాట్లపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొమీరే నరేష్ తో గ్రామ యువకులు సమావేశమై జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించే విధానంపై చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు, గ్రామస్థుల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు కనకణాల రాజు పాల్గొన్నారు.

## పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటు ప్రతిపాదన



**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 3(వార్త సంధ్య ) :** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకోడ్ గ్రామం లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఏర్పాట్ల సందర్భంగా జరిగిన సమావేశంలో ఒకటవ వార్డు సభ్యులు మహమ్మద్ షరీఫ్ పాషా ముఖ్యమైన సలహాను వెల్లడించారు. చీకోడ్ గ్రామంలో మహానుభావులు జ్యోతిబా పూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేస్తే మన గ్రామానికి గౌరవం పెరుగుతుందని, యువతకు ప్రేరణ కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలు, నాయకులు కలిసి ఈ ప్రతిపాదనను పరిశీలించి అమలు చేయాలని వినతిపత్రం రూపంలో కోరారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా ఘనంగా శిలువ మార్గం బారి ప్రదర్శన నిర్వహణ





**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 03 (వార్త సంధ్య) :** ఆర్ సిఎం చర్చ్ వారి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసుక్రీస్తు శిలువ మార్గం బారి ప్రదర్శనను భక్తి భావాలతో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శన చుంచుపల్లి బైపాస్ రోడ్ నుండి ప్రారంభమై ఆర్ సిఎం చర్చ్ వరకు కొనసాగింది. మార్గమధ్యంలో భక్తులు శిలువను మోస్తూ, ప్రార్థనలు చేస్తూ, ఏసుక్రీస్తు అనుభవించిన శ్రమలను స్మరించుకుంటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మల్లెల ఉషారాణి, నలుపు మోసెస్ బాబు, శిరీష, అఖిల్ గిల్బర్ట్, అనూష, ఆనందరావు, రాజు తదితరులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. అలాగే పెద్ద సంఖ్యలో సంఘస్తులు, యువత, మహిళలు పాల్గొని భక్తి శ్రద్ధలతో శిలువ మార్గాన్ని అనుసరించారు. శిలువ మార్గంలో వివిధ స్థలాల్లో ప్రార్థనలు నిర్వహిస్తూ, యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు, చర్చ్ పెద్దలు భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలు అందజేశారు. గుడ్ ఫ్రైడే యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రేమ, క్షమ, త్యాగం వంటి విలువలను జీవితంలో పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం మొత్తం ప్రశాంత వాతావరణంలో సాగి, భక్తుల ఆధ్యాత్మికతను పెంపొందించింది. చివరగా ఆర్ సిఎం చర్చ్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

## కాంగ్రెస్ గూటికి తాళ్లపల్లి సర్పంచ్ నీల ప్రభాకర్



**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 03(వార్త సంధ్య ) :** సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామం తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజాహిత పథకాలకు ఆకర్షితులై, దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపాటుకు తోడ్పడుతూ తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీల ప్రభాకర్ మాట్లాడుతూ, దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ ప్రజల మద్దతు పెరుగుతోందని, తన చేరికతో పార్టీ మరింత శక్తివంతమై విజయదిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, దుబ్బాక మరియు మిరుదొడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్లు కొంగరి రవి, బొమ్మర సంయుక్త శ్రీధర్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, బేగంపేట గ్రామ సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, తాళ్లపల్లి ఉప సర్పంచ్ పాతూరి నవీన్ గౌడ్, నగరం ఉప సర్పంచ్ జీడిపల్లి రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, జంగపల్లి ఉపసర్పంచ్ రామగుల్ల స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో ఈ చేరిక రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

## దొడ్డి కొమురయ్య గొప్ప విప్లవ వీరుడు: హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**దొడ్డి కొమురయ్య గొప్ప విప్లవ వీరుడు, దొరలపై పోరాటం చేసిన గొప్ప మహనీయుడు అని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు.**

**కురుమ యువ చైతన్య సమితి సభ్యులను ప్రత్యేకంగా అభినందించిన బండారు దత్తాత్రేయ**

**దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని బహుకరించిన ఆది కృష్ణయ్య కురుమకు సన్మానం**

**ఎల్బీనగర్, వార్త సంధ్య:** దొడ్డి కొమురయ్య గొప్ప విప్లవ వీరుడు, దొరలపై పోరాటం చేసిన గొప్ప మహనీయుడు అని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గ కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షుడు కాలిన మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొమరయ్య అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో బలహీన వర్గాల పాత్ర గొప్పదన్నారు. కొమరయ్య తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారన్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు న్యాయం జరిగినప్పుడే సామాజిక తెలంగాణ సాధ్యం అవుతుందన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కొమురయ్య తన ప్రాణాలను లెక్కచేయకుండా నిజాం నియంతృత్వ పాలనను ఎదిరించి పోరాడరని గుర్తు చేశారు. ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కురుమ కులస్తులు రాజకీయంగా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేష్ కురుమ మాట్లాడుతూ కురుమలకు కార్పొరేషన్ పదవులతోపాటు కురుమ కార్పోరేషన్ ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, ఈశ్వరమ్మ యాదవ్, కొప్పుల నరసింహారెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి, కేవైసీఏసీ ఎల్బీనగర్ నియోజకవర్గ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలం శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మందుల విద్యాసాగర్, కర్రే శంకర్, మందుల సత్యం, నర్రి వెంకన్న, కలర్ఫుల్ యూత్ సభ్యులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు విపిఆర్ కంపెనీలో సేఫ్టీ ఆఫీసర్లు, మైనింగ్ ఆఫీసర్లు తనిఖీలు.

**ఫిట్నెస్ లేని సాని దంపర్లను నిలిపివేసిన మైన్ సేఫ్టీ అధికారులు**

**మణుగూరు సింగరేణి ఏరియాలో గని ఓసి2 లో ఘటన...**






**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 03 (వార్త సంధ్య) :** సింగరేణి మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్-2లో పనిచేస్తున్న విపిఆర్ దుర్గ (డీఐఎంపీఎల్) ఓబీ కంపెనీలో ఇటీవల జరిగిన ప్రమాద సంఘటన నేపథ్యంలో డిప్యూటీ డైరెక్టర్ మైన్ సేఫ్టీ దిలీప్ కుమార్ రక్షణ తనిఖీ చర్యలను చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా ఫిట్నెస్ సర్టిఫికేట్ మరియు అవసరమైన అనుమతులు లేని సుమారు వందకు పైగా సాని డంపర్లను గుర్తించి వెంటనే నిలిపివేశారు. గురువారం (రెండో తేదీ) సెకండ్ షిఫ్ట్ బ్లాస్టింగ్ అనంతరం మొత్తం వాహనాలను పరిశీలించగా కేవలం 35 భారీ డంపర్లకే ఫిట్నెస్ అనుమతులు ఉన్నట్లు బయటపడింది. మిగిలిన ఫిట్నెస్ లేని వాహనాలన్నింటిని పూర్తిగా పార్కింగ్ యార్డుకే పరిమితం చేస్తూ వాటి కార్యకలాపాలను నిలిపివేయడం జరిగింది. ఇటీవల జరిగిన ప్రమాదంలో ఒక ఓబీ వర్కర్ మృతి చెందిన నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల సూచనలు జారీ చేశారు. కార్మికులు, సూపర్వైజర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత రక్షణ పరికరాలు (పిపిఇ) తప్పనిసరిగా ధరించాలని ఆదేశించారు. అలాగే పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు పాటించడం, హాల్ రోడ్ల నిర్వహణ, సరైన లైటింగ్, వాటర్ స్ప్రేయింగ్ వంటి అంశాల్లో నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఓబీ యాజమాన్యానికి స్పష్టం చేశారు. కోల్ మైన్స్ రెగ్యులేషన్ (సిఎంఆర్ - 2017) నిబంధనల ప్రకారం భద్రతా సూత్రాలు కచ్చితంగా అమలు చేయాలని, సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ (ఎస్ఎంపి), స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ( ఎస్ఓపి) ప్రకారం గనుల్లో మరియు గ్యారేజీల్లో పనులు నిర్వహించాలని లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ తనిఖీలు గనుల్లో భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి కీలకంగా మారాయని అధికారులు తెలిపారు.

## దుబ్బాక మైనారిటీ పాఠశాల మరియు కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం



**దుబ్బాకప్రతినిధి ఏప్రిల్ 3( వార్త సంధ్య ) సిద్దిపేట జిల్లా :** దుబ్బాకలోని మైనారిటీ పాఠశాల మరియు కాలేజీలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు వెస్ట్రల్ మెదక్ జిల్లా ఆర్ఎల్సీ బహుమతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముస్లిం మైనార్టీ విద్యార్థులకు 75 శాతం సీట్లు కేటాయించగా, మిగతా 25 శాతం సీట్లు ఎాజ, ఎాజ, ఎా, దీజ, జైనులు, సిక్కులు, బౌద్ధ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పాఠశాలలో 5వ తరగతి, 6, 7, 8 తరగతుల్లో ఖాళీ సీట్లు ఉండగా, కాలేజీలో ఇంటర్మీడియట్ ఫ్రీజ, దీఇాజ గ్రూపుల్లో కూడా అడ్మిషన్లు కొనసాగుతున్నాయని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. మరింత సమాచారం కోసం 73311 70826, 98855 95256, 96525 95640 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## గుంతలమయమైన రోడ్డు, మరమ్మతులు చేయాలని గంగపురం గ్రామస్తుల ధర్నా



**యాదాద్రి భువనగిరి జిల్లా, ఏప్రిల్ 03(వార్త సంధ్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా,గుండాల మండల పరిధిలోని గంగాపురం గ్రామస్తులు రోడ్డు మరమ్మతులు చేయాలని రోడ్డు పై బైటాయించి ధర్నా నిర్వహించారు , మండల కేంద్రం గుండాల నుండి గంగపురం వెళ్ళే దారి అంతా గుంతల మయంగా తయారైందనీ, అదేవిధంగా గాంగపురం నుండి సూర్యాపేట జనగాం హైవే కి కలిసే ఈ రహదారి ప్రయాణానికి నరకప్రాయంగా మారినదని వారు తెలిపారు, ప్రజలు నిత్యం మండల కేంద్రానికి రాకపోకలు చేయడానికి నానా అవస్థలు పడుతున్నారని , అయినా కూడా అధికారులు పట్టించుకోవడం లేదని , వెంటనే స్థానిక ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్పందించి రోడ్డు రవాణా శాఖా మంత్రి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టాలని వెంటనే రోడ్డు మరమత్తులు చేపట్టాలని శాశ్వత పరిష్కారం చూపాలని బీజేపీ, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి రోడ్డు పై రాస్తారోకో చేపట్టారు నాయకులు , గ్రామస్తులు ఈ ధర్నా కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు విజయ్ రెడ్డి, బీజేపీ నాయకులు కాళి శ్రీను,సురేష్, శ్రీకాంత్, మరియు బీఆర్ఎస్ నాయకులు అల్వల అంజయ్య, అల్వాల కృష్ణ, ఐలేష్, బిక్షమయ్య, యాకూబ్, సోమయ్య, అనిల్, వార్డు సభ్యులు సుమలత, అన్నయ్య, కృష్ణ, సురేష్ విద్యార్థులు చరణ్, అభిసాయి, బన్నీ, పండు, మహేష్ , మహిళలు ప్రమీల, లక్ష్మీ, నర్సమ్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గిరిజన బిడ్డలు కార్పొరేట్ రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**కొత్తగూడెం నూతన మేయర్ మూడు గణేష్**



**కొత్తగూడెం కార్పొరేషన్, ఏప్రిల్ 03 (వార్త సంధ్య) :** గిరిజన బిడ్డలు విద్యతో పాటు కృషి, పట్టుదలతో కార్పొరేట్ రంగంలో కూడా ఉన్నత స్థాయికి ఎదిగి కీలక పదవులను అలంకరించాలని కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ లక్ష్యంతో కష్టపడితే ఎలాంటి రంగంలోనైనా విజయాన్ని సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో రిలయన్స్ జియో ప్రాజెక్ట్ మేనేజర్గా గత ఏడు సంవత్సరాలుగా సేవలందిస్తూ సహచర ఉద్యోగులు, స్థానిక ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకున్న భూక్య శేఖర్ పదోన్నతి పొంది గుజరాత్లోని జాంనగర్లో ఉన్న దేశంలోనే అతి పెద్ద రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థకు వెళ్లనున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు తో కలిసి మేయర్ మూడు గణేష్ శేఖర్ కు శాలువా కప్పి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ సాధించిన విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని, ముఖ్యంగా గిరిజన యువత ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకుని మరింత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ జిల్లా కోఆర్డినేటర్ బండి విజయభాస్కర్, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జర్పుల ఉపేందర్, లావుడియా హరిలాల్, వంశీ, రమేష్ నాయక్, సాంబ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి

భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 03 (వార్త సంధ్య) :** జిల్లాలో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని కవర్ చేస్తూ ఖచ్చితమైన డేటా సేకరణ జరగాలని ఆయన తెలిపారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం అధికారులతో మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 1 నుంచి 3 వరకు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఫీల్డ్ ట్రైనర్స్కు మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్ ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ పి. సుస్మిత రజిని పాల్గొని 34 మంది ట్రైనీస్కు జనగణన విధానం, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో జాగ్రత్తలు, డిజిటల్ విధానాలపై అవగాహన కల్పించారు. మూడవ రోజు పాలకోయ తండాలో ప్రాక్టికల్ డెమో నిర్వహించగా, కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ సమక్షంలో ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరణ విధానాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు కీలకమని, కాబట్టి అధికారులు బాధ్యతగా, నిర్లక్ష్యం లేకుండా పని చేయాలని సూచించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ డేటా సేకరణ చేయాలని ఆదేశించారు.



# ఐకమత్యంతో గెలుచుకున్నాం

**చరిత్ర ఉన్నంతవరకు అమరావతి ఉంటుంది: సీఎం చంద్రబాబు**

**అమరావతికి బిల్లుకు పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించటంపై ఉద్దండరాయునిపాలెంలో సంబరాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు దంపతులు**

**కుట్రలు, విధ్వంసకర పరిస్థితుల్లో రాజధాని సంపాదించుకున్నామని వెల్లడి**



చరిత్ర ఉన్నంతవరకు అమరావతి చిరస్మరణీయమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పార్లమెంట్ ఉభయసభల్లో చట్టబద్ధతతో ఇక అమరావతి అన్‌స్టాపబుల్, అజేయం, అజరామరం అంటూ గట్టిగా నినదించారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు అమరావతికి మద్దతు తెలిపితే మద్దతు తెలపని పనికిమాలిన వైఎస్సార్సీపీ పీడ రాష్ట్రానికి విరగడ కావాలని మండిపడ్డారు. ప్రజలు ఆ పార్టీని మర్చిపోయి శాశ్వతంగా బ్లాక్ చేయాలని పిలుపునిచ్చారు. జగన్ చేసిన మావిగన్ ప్రతిపాదనకు డిక్షనరిలో కూడా అర్థం దొరకలేదని దుయ్యబట్టారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించటంపై రాజధాని ప్రాంతంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సీఎం చంద్రబాబు రాజధానిలోని ఉద్దండరాయునిపాలెంలో సతీసమేతంగా సంబరాల్లో పాల్గొన్నారు. నాడు అమరావతి రైతులు, మహిళల ఉద్యమానికి మద్దతు పలికి ఉద్యమ శిబిరాలకు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి వెళ్లారు. ఉద్దండరాయునిపాలెంలోనే 2015లో రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేసారు. చంద్రబాబు దంపతులకు అమరావతి రైతులు, మహిళలు అప్యాయంగా స్వాగతం పలికారు. చంద్రబాబు వెంట మంత్రులు నాదెండ్ల మనోహర్, పీ. నారాయణ, అచ్చెన్నాయుడు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్. భాష్యం ప్రవీణ్‌లు ఉన్నారు. అమరావతికి వచ్చింది తాత్కాలిక ఇబ్బందులే ఇక అపజయం లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిని గెలిపించింది రైతుల ఐకమత్యమే అని అన్నారు. దిక్కుమాలిన వైఎస్సార్సీపీ తప్ప దేశంలోని అన్ని పార్టీలు అమరావతికి పార్లమెంట్‌లో మద్దతు తెలపటం చరిత్ర అని వెల్లడించారు. చరిత్రలో వీరవనితలు గురించి చదివాం కానీ అమరావతి ఉద్యమంలో అతివల పోరాటం వీర వనితలను మించి చూశామని తెలిపారు. తెలుగు జాతి గుండె, గౌరవం అమరావతే: హక్కుల కోసం వీరోచితంగా పోరాడి సాధించిన ఘనత అమరావతి ఉద్యమానిదని సీఎం చంద్రబాబు కొనియాడారు. అమరావతి-అరసవల్లి పాదయాత్రలో నాడు ఒక అడుగు వెనక్కి తగ్గినా 10 అడుగులు ముందుకు దూకి అమరావతిని సాధించుకున్నామని అన్నారు. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఆదర్శ రాజధాని తెలుగు జాతి గుండె, గౌరవం అమరావతే అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఓ ప్రాజెక్టుకు రెండు సార్లు ప్రధాని రావడం అమరావతి పనుల విషయంలోనే జరిగిందని సీఎం అన్నారు. అమరావతి నిర్మాణాలు పూర్తి అయ్యాక మరోమారు ప్రధాని ప్రారంభోత్సవాలకు వస్తారని సీఎం వెల్లడించారు. అమరావతిపై జగన్‌కు జ్ఞానోదయం కాలేదు కానీ ఇంకా పిచ్చి ముదిరిందని మండిపడ్డారు. చట్టాన్ని మారుస్తామని వాగే పిచ్చి పిచ్చి మాటలు ఆచరణ సాధ్యం కాదని స్పష్టం చేశారు. అమరావతితో పాటు రాష్ట్రంలో ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. అమరావతి విషయంలో ఇంత జరిగినా వైఎస్సార్సీపీకి మాత్రం బుద్ధి రాలేదని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీవి అన్నీ బుద్ధి లేని వ్యాఖ్యలు, దుర్మార్గపు ఆలోచనలే అని ధ్వజమెత్తారు. అమరావతిని చంపాలనుకున్న వైఎస్సార్సీపీ బాగుపడదని హెచ్చరించారు. ఉద్దండరాయినిపాలెంలో అమరావతి శంకుస్థాపన శిలాఫలకాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. పవిత్ర నీరు మట్టి ప్రదేశం వద్ద మొకరిల్లి ప్రణామం చేశారు. వేదిక వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో చంద్రబాబు దంపతులు పాల్గొన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో సవరణ బిల్లు ఆమోదం పొందడంతో రాజధాని ప్రాంతంలో రైతులతో కలిసి దీపహారతిలో మంత్రులతో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు.

# విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే

**రాజ్యసభలో తెలంగాణ ఎంపీల డిమాండ్**

**రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ**

**తెలంగాణకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసిన తెలంగాణ ఎంపీలు**

**12 ఏళ్ల తర్వాత కూడా ఆస్తుల పంపకం పూర్తికాలేదనన్న రేణుకా చౌదరి**

**రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సమయంలో తెలంగాణ ఎంపీలు గళమెత్తారు. 12 ఏళ్లు అవుతున్నా విభజన హామీలను ఇంకా అమలు చేయలేదని వారు వాపోయారు. ఏపీకి ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణకు దక్కడం లేదని వారు కేంద్రంపై మండిపడ్డారు. విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో అమలుకాని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.**



**విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే :** విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి గుర్తు చేశారు. విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందేనని, ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలని, 12 ఏళ్ల తర్వాత ఆస్తుల పంపకం పూర్తికాలేదని తెలిపారు. ఆస్తుల పంపకంపై రెండు రాష్ట్రాలు సంతృప్తిగా లేవని రేణుకా చౌదరి తెలిపారు. ఏపీ, తెలంగాణ ప్రజలు కవలపిల్లల వంటివారని, కలిసే ముందుకు సాగక తప్పదని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. బీజేపీతో సఖ్యత వల్ల ఏపీ కొంతవరకు సాధించుకుంటోందని, నాలుగైదు గ్రామాలు ఏ రాష్ట్రానికీ చెందకుండా పోయాయని గుర్తు చేశారు. భౌగోళికంగా ఏపీలో ఉన్నా ఆ గ్రామాలు ఇబ్బంది పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్ణీత కాలపరిమితితో విభజన హామీలు అమలు చేయాలని, పారదర్శక విధానంలో విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.1.47 లక్షల కోట్ల విభజన ఆస్తుల పంపకాలు పూర్తికాలేదని తెలిపారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం ఆటలాడుతోందని, విభజన హామీలు అమలు చేయనందున 2 రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. "కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల విధాన పక్షవాతం, కపటత్వం ఎలా ఉందంటే అప్పటి ముఖ్యమంత్రి మూడు రాజధానుల కోసం చేసిన డిమాండ్‌ను వీరు సమర్థించారు. అది ఎక్కడైనా విన్నారా? దీనివల్ల 12 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా పోయింది. జాతీయ సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, అవి పూర్తిగా ఏర్పడ్డాయా? దుగరాజపట్నంలో ప్రధాన ఓడరేవు నిర్మిస్తామని వాగ్దానం చేశారు. కానీ అది నెరవేరలేదు. కడపలో ఉక్కు కర్మాగారం అదృశ్యమైంది. రైల్వే జోన్ హామీ దశాబ్దం తర్వాత ఇప్పుడు కుంటుకుంటూ వస్తోంది. 1.42 లక్షల కోట్ల రూపాయల ఉమ్మడి ఆస్తుల విభజన ఇప్పటికీ జరగలేదు. విద్యుత్ బకాయిల వివాదం పరిష్కారానికి ఒక తటస్థ విభాగం అవసరం. ఇంతవరకు ఏమీ చేయలేదు. కృష్ణా నదీ జలాల వివాదంలో తెలంగాణకు తక్కువ నీరు అందుతోంది. మేము ఆంధ్రకు నీరు ఇవ్వడాన్ని వ్యతిరేకించడం లేదు. షెడ్యూల్ 8లోని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థల ఏర్పాటు తెలంగాణకు పూర్తి చేయలేదు. తెలంగాణలోని రామగుండం ప్లాంట్.. తెలంగాణ ప్రభుత్వం, ఎన్టీపీసీ మధ్య స్పష్టమైన విద్యుత్ కొనుగోలు ఒప్పందం లేకపోవడం వల్ల నిలిచిపోయింది. తెలంగాణకు వాగ్దానం చేసిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు" - రేణుకా చౌదరి, కాంగ్రెస్ ఎంపీ

**హామీలు అమలు చేయాలని డిమాండ్ :** కేసీఆర్ చేసిన ఎంతో పోరాటం వల్ల తెలంగాణ సాకారమైందని బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి అన్నారు. ప్రాంతాలుగా వేరవుదామని, అన్నదమ్ముల్లా కలిసుందాం అని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారని, తెలంగాణ మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు కనీసం చర్చ కూడా జరగలేదని ఆరోపించారు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేకసార్లు అన్నారని, ఏపీ విభజన బిల్లును ఏపీ పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దని డిమాండ్ చేశారు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదని విమర్శించారు. కేంద్రం సహకరించకున్నా తెలంగాణ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇవాళ దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని గుర్తు చేశారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**సురేశ్‌రెడ్డి, కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం :** రాజ్యసభలో కాళేశ్వరం అంశంపై సురేశ్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. సీఆర్ పాటిల్ వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఆర్‌పాటిల్ తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం గురించి కేంద్రమంత్రి ఏకపక్షంగా వ్యాఖ్యలు చేశారని సురేశ్‌రెడ్డి తెలిపారు. రూ.లక్ష కోట్లు నదిలో కొట్టుకుపోయాయని కేంద్రమంత్రి మాట్లాడారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం ఒక్క డ్యామ్ మాత్రమే కాదని, ఒక్క డ్యామ్‌లో రెండు పిల్లర్లు మాత్రమే కుంగితే మొత్తం ప్రాజెక్టు వృథా అన్నట్లుగా మాట్లాడారని అన్నారు. తెలంగాణతో పాటు ఏపీ కూడా అభివృద్ధి చెందాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరం ఏపీ వాళ్లతో పాటు ఎంతోమందికి గమ్యస్థానంగా ఉందని పేర్కొన్నారు. సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని నిపుణుల కమిటీ చెప్పిందని, కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబం ఒక ఏటీఎంగా వాడుకున్నదని విమర్శించారు. కనీసం ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. లక్ష కోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారని ప్రశ్నించారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారని, దస్త్రాలు పట్టుకుని సోనియాగాంధీ ఇంటికి కేసీఆర్ వెళ్లారని పేర్కొన్నారు.

# 1,600 రోజులకు పైగా పోరాడారు

**అమరావతి బిల్లు విజయం రైతులదే: మంత్రి లోకేశ్**

**రెండేళ్లలో అమరావతి ఫేజ్ -1 పనులు పూర్తవుతాయని స్పష్టం చేసిన మంత్రి లోకేశ్**

**చట్టబద్ధతకు సహకరించిన పార్టీలు, నేతలకు ధన్యవాదాలు తెలిపిన లోకేశ్**



రెండేళ్లలో అమరావతి ఫేజ్ -1 పనులు పూర్తవుతాయని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. రాజ్యసభలో రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఏకైక రాజధాని అమరావతి అని చెప్పిన జగన్ గెలిచిన ఆర్నెళ్లలో మూడు రాజధానుల పేరిట డ్రామా చేశారని మండిపడ్డారు. ప్రపంచంలో మూడు రాజధానుల విధానం ఎక్కడా విజయవంతం కాలేదని మంత్రి అన్నారు. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని అమరావతిని ఎంపిక చేశామన్నారు. రెండేళ్లలో ఫేజ్-1 పనులు పూర్తి చేస్తామని తేల్చి చెప్పారు. కేంద్రం నుంచి ఇప్పటికే 18 వేల కోట్ల సాయం అందిందన్నారు. మూడు ఆర్థిక ప్రాంతాలుగా, ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఏకైక రాజధానిగా అమరావతి ఉంటుందని గత ఎన్నికల్లో మళ్లీ చెప్పారని మంత్రి లోకేశ్ అన్నారు. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో ప్రజలు విజయాన్ని కట్టబెట్టారన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో విశాఖ ఎంపీ గెలిచారని జగన్ చెప్పిన ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌లోనే మా ఎంపీ గెలిచారని లోకేశ్ పేర్కొన్నారు. ప్రజలంతా అమరావతే ఏకైక రాజధాని అని మద్దతు పలికారని చెప్పారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందేందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. బిల్లుకు ఒక్క పార్టీ మినహా అన్ని పార్టీలూ మద్దతు తెలిపాయి. ఈ విజయం అమరావతి రైతులదే అని లోకేశ్ అన్నారు. "అమరావతిలో రూ.50 వేల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడం వల్ల ఐదేళ్లు నష్టపోయాం. ఐదేళ్లు నష్టపోవడం వల్ల రాజధానిలో నిర్మాణం వ్యయం పెరిగిపోయింది. ఏపీలో విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లుగా అభివృద్ధి చేస్తున్నాం. జగన్ గెలిచిన ఆర్నెళ్లలో మూడు రాజధానుల పేరిట డ్రామా మెదలుపెట్టారు. 2024 ఎన్నికల్లో జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు. అమరావతి బిల్లుపై రాజ్యసభలో 11 పార్టీలు మాట్లాడాయి. 11 సంఖ్య వైఎస్సార్సీపీ వెంటాడుతోంది." - నారా లోకేశ్, మంత్రి

**గ్రహణం వీడి చట్టబద్ధత వచ్చింది:** రాజధానికి పట్టిన గ్రహణం వీడి, ప్రజారాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చిందని మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. చట్టబద్ధతకు సహకరించిన పార్టీలు, నేతలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఆనంద సమయంలో అమరావతికి దీపహారతులు ఇద్దామన్నారు. ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి ఈ చారిత్రాత్మక విజయాన్ని జరుపుకుందామని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ దీపాలతో సెల్ఫీ తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయాలని సూచించారు. మన రాజధాని మన గౌరవం అన్నారు. చ్యూాుష్ఘుఅనెం×అఒఱఖ హ్యాష్‌ట్యాగ్‌తో అందరూ షేర్ చేయాలని ఎక్స్ వేదిక ద్వారా లోకేశ్ కోరారు. అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో పాల్గొన్న ఎంపీలకు లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ గ్యాలరీ నుంచి బయటకొచ్చాక పలు పార్టీల ఎంపీలను లోకేశ్ కలిశారు. రాజ్యసభ క్యాంటీన్‌లో ఎంపీలతో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ బిల్లు రాజ్యసభలో ప్రవేశపెట్టగా, సుమారు రెండు గంటల చర్చ అనంతరం ఆమోదం తెలిపింది. ఆ తర్వాత కేంద్ర కేబినెట్ పోస్ట్ ఫ్యాక్టో ర్యాటిఫికేషన్ చేసి అనంతరం రాష్ట్రపతి ఆమోదానికి పంపనుంది. రాష్ట్రపతి ఆమోదం అనంతరం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

## అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులుగా డాక్టర్ వేముల లక్ష్మణ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు





**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 3 :** శుక్రవారం నాడు టూరిజం ప్లాజా లో ఏర్పాటుచేసిన ఆల్ ఇండియా వడ్డెర సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యుల సమక్షంలో ప్రకటించారు ఆల్ ఇండియా వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శిగా డాక్టర్ వరికుప్పల శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులుగా దండుగు మైసయ్య, ఆల్ ఇండియా యూత్ అధ్యక్షులుగా డాక్టర్ లోకేష్ వేముల జాతీయ యూత్ కార్యదర్శిగా శేఖర్ తెలంగాణ స్టేట్ లీగల్ సెల్ అధ్యక్షులుగా వి శ్రీనివాసరావు లను ఎంపిక చేశారు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా హనుమయ్యనుసూర్యపేట జిల్లా ఉపాధ్యక్షులుగా భాస్కర్ ను ఎంపిక చేశారు వడ్డెర సంక్షేమ సంఘం ఆలిండియా మహిళా అధ్యక్షులుగా తిరుమల దేవిని ఎంపిక చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా బొందసు మాధవి లను ఎంపిక చేశారు రాష్ట్ర మహిళ సెక్రటరీగా ఆలంకుంట్ల రాజమ్మ ను ఎంపిక చేశారు. వడ్డెర సంక్షేమ సంఘం నేతలుగా శిరీష్ గోపాల్ ను ఎంపిక చేయడం జరిగింది ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు కార్యవర్గాన్ని బలోపేతం చేయడం కోసం చర్యలు తీసుకుంటామని కమిటీ సభ్యులు చెప్పారు



## పెద్దపడిశాల మణికంఠ పౌండేషన్ దయాగుణం

**- మానవత్వం చాటుకున్న ఫౌండేషన్ చైర్మన్ రణమల్ల శ్రీనివాస్ రెడ్డి**



**యాదాద్రి భువనగిరి జిల్లా,ఏప్రిల్ 03 (వార్త సంధ్య) :** గుండాల మండల పరిధిలోని పెద్దపడిశాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు నత్తి కొండయ్య ఇటీవల గుండె పోటుతో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా మణికంఠ ఫౌండేషన్ చైర్మన్ రణమల్ల శ్రీనివాస్ రెడ్డి దృష్టికి వెళ్ళడం తో తక్షణమే ఆయన స్పందించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలను కష్టాలలో ఆదుకున్నప్పుడే వారినీ సమస్యల నుంచి గట్టెక్కించడం లో సఫలీకృతులమవుతాం, మానవత్వం తో పనిచేయడంలోనే ఆనందం ఉంటుందని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఆర్థిక వెసులుబాటు ఉన్నవాళ్లు మానవత్వంతో చేయూతను అందించడం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. సర్వేజన సుఖినోభవంతు అని అన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ రెడ్డి తో పాటు గ్రామ ఉపసర్పంచ్ మట్టగజ్జ మల్లేష్, బందెల సోమ నర్సయ్యలు కలిసి కొండయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## తమిళనాడు నుంచి వచ్చి వరంగల్‌లో చైన్ స్నాచింగ్

**వరంగల్ పరిధిలో చైన్ స్నాచింగ్ చేస్తున్న ఇద్దరు దొంగల అరెస్టు**

**నిందితుల నుంచి దాదాపు రూ.15 లక్షల విలువ గల బంగారు అభరణాలు, బైకు స్వాధీనం**





వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని చైన్ స్నాచింగ్‌లు చేస్తున్న ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ పట్టుబడిన ఇద్దరు నిందితులు తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. స్నాచింగ్ చేసి పారిపోయే క్రమంలో పోలీసులకు సమాచారం రావడంతో వారిని సీసీఎస్, హనుమకొండ పోలీసులు సంయుక్తంగా అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితుల నుంచి పోలీసులు రూ.15 లక్షల 20 వేల విలువ గల 95 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. "చైన్ స్నాచింగ్ గ్రూప్‌ని అరెస్టు చేశాము. దీనిలో ఇద్దరు నిందితులు ఉన్నారు. వీరిద్దరూ తమిళనాడుకు చెందిన వారు. వీరి వయసు దాదాపు 30 ఏళ్లు ఉంటుంది. వీళ్లను ఆరు కేసుల్లో అరెస్టు చేశాము. తమిళనాడు నుంచి ట్రైన్‌లో వచ్చి ఇలా వరంగల్, కాగజ్‌నగర్ వంటి నగరాల్లో దిగి స్నాచింగ్ చేసి తిరిగి మళ్లీ తమిళనాడు వెళ్లిపోయేవారు.

**మరో దొంగతనం కేసులో ఇద్దరు అరెస్టు :** జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బు సంపాదించాలనుకుని నిందితులు గొలుసు దొంగతనాలకు పాల్పడ్డారని నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఏపీలోని కర్నూల్‌తో సహా హనుమకొండలో మొత్తం ఐదు చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడ్డారని చెప్పారు. ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా వీరిని పట్టుకున్నట్లు తెలిపారు. మరో ఘటనలో తాళం వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను సైతం పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి దాదాపు రూ. 10 లక్షల విలువ గల 35 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు లక్షల నగదు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు, మొబైల్ ఫోన్లు, వాచ్‌లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

**తండ్రికుమారుల ఇద్దరిదీ నేర చరిత్రే :** ఈ ఇద్దరి దొంగలను తాజాగా ఓ ఘటనలో బైక్ దొంగతనం చేసి తర్వాత చైన్ స్నాచింగ్‌లు చేశారు. ఈ నేపథ్యంలో వీరి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇద్దరు పట్టుబడ్డారు. ఆ తర్వాత ఇద్దరిపై ఇంతకముందే ఆరు కేసులు నమోదు అయినట్టు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా నిందితుల్లో ఒకరి తండ్రికి గతంలోనే నేర చరిత్ర ఉందని తెలిసింది. తండ్రి గురించి ఆరా తీయగా ఆయనపై నమోదైన కేసులన్నీ తమిళనాడులో ఉన్నట్లు తేలింది. అతనిపై మొత్తం తొమ్మిది కేసులు ఉన్నాయని తెలిసింది. అతడు దోపిడీలతో పాటుగా ఇంట్లో దొరికే సామాన్లు కూడా దొంగతనం చేసే చేసేవాడని పోలీసులు తెలిపారు. అరెస్ట్ చేసిన నిందితులను కోర్టులో హాజరుపరుచగా న్యాయమూర్తి 14రోజుల రిమాండ్ విధించారు. "ఈ మధ్యకాలంలో ఇక్కడ జరిగిన ఘటనలో బైక్ దొంగతనం చేసిన తర్వాత స్నాచింగ్‌లు చేసి తిరిగి వెళ్లే క్రమంలో మాకు సమాచారం రావడంతో వారిని పట్టుకోవడం జరిగింది. వీరిని విచారణ చేయగా ఆరు కేసులు బయటికి వచ్చాయి. అందులో ఏపీలోని కర్నూల్‌లో ఒకటి, మిగతావి ఐదు కేసులు వరంగల్‌లో ఉన్నాయి. వీరి నాన్నకు కూడా నేర చరిత్ర కూడా ఉంది. ఆయనపై మొత్తం తొమ్మిది కేసులు ఉన్నాయి. కొన్ని స్నాచింగ్‌లు, దోపిడి కేసులన్నీ కూడా తమిళనాడు రాష్ట్రంలోని ఉన్నాయి. వీరు చైన్ స్నాచింగ్ ఒక్కటే కాకుండా ఇంటి దొంగతనాలు కూడా చేశారు.

# ప్రపంచంలోనే 5 సంపన్న నగరాలు ఇవే.. అన్ని సౌకర్యాలకు అనువైనవి..



ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలు ఉన్నాయి. వీటిలో కొన్ని పర్యాటక రంగంలో బెస్ట్, కొన్ని టెక్నాలజీలో బెస్ట్. అయితే చాల సిటీస్ మంచి జీవన వైవిధ్యం కలిగి ఉన్నాయి. అలాగే ప్రపంచంలో సంపన్న నగరాలు కూడా ఉన్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి విద్య, ఉద్యోగంతో పాటు అన్ని అనువైన సౌకర్యాల అందించే నగరాలు కొన్ని మాత్రమే ఉన్నాయి. వాటిలో టాప్ 5 నగరాలూ ఏంటి.? ఈ స్టోరీలో తెలుసుకుందామా.. న్యూయార్క్ నగరం, యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు. న్యూయార్క్ నగరం, యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు.

1 / 5

టోక్యో, జపాన్: టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది. టోక్యో, టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది.

2 / 5

శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా, సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది. శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది.

3 / 5



లండన్, లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు. లండన్, లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు.

4 / 5

సింగపూర్: సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ, బలమైన బ్యాంకింగ్ దీనిని ధనవంతులు, వ్యాపారాలకు అనువైనదిగా చేస్తాయి. తక్కువ పన్ను కారణం అనేక దేశాల ప్రజలు ఇక్కడకి పని కోసం వెళ్తుంటారు. సింగపూర్ సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ,

# పురుగులున్నాయని ఈ పండును పడేస్తున్నారా..
# అయితే పెద్ద తప్పు చేసినట్లే.. లభాలు తెలిస్తే..






మేడిపండు.. ఈ పండు గురించి దాదాపు అందరికీ తెలుసు. ఎలాగంటే.. మేడిపండు చూడు..మేలమై ఉండును..పొట్ట విప్పి చూడు పురుగులుండును..అనే వేమన శతకం అందరూ చదివే ఉంటారు. ఈ పండు చూసేందుకు అచ్చం అంజీర పండులాగే ఉంటుంది. కానీ, మేడిపండును విప్పి తినకూడదు. ఎందుకంటే మేడిపండులో పురుగులు ఉంటాయి. కానీ, మేడిపండును ఒక సూపర్ ఫుడ్ అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మేడి పండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుండ్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుండ్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి.మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది. మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది.

# మీకూ చీటికిమాటికి పట్టరాని కోపం వస్తుందా?
# కోపాన్ని చిటికెలో మాయం చేసే టిప్స్ ఇవే..

కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది.. ఒక్కోసారి చిరాకు ఎక్కువగా ఉంటుంది. దీంతో కోపం ముక్కుపైకి వచ్చి తిష్టవేస్తుంది. ఇలా కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది. అది శాంతిని నాశనం చేస్తుంది. సంబంధాలను కూడా విచ్ఛిన్నం చేస్తుంది. మీరు కూడా అందరిపై ఒకే విధంగా కోపంగా ఉంటారా? ఈ కోపాన్ని ఎలా నియంత్రించుకోవాలా అని ఆలోచిస్తున్నారా? ఈ చిట్కాలు పాటించండి..

### కోపాన్ని నియంత్రించుకోవడానికి చిట్కాలు

**లోతైన శ్వాస తీసుకోవాలి**

కోపాన్ని నియంత్రించడానికి సరళమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం లోతైన శ్వాస తీసుకోవడం. మనం కోపంగా ఉన్నప్పుడు మన శ్వాస వేగం అవుతుంది. ఇది శరీరంలో ఒత్తిడిని మరింత పెంచుతుంది. ఇది మరింత కోపానికి దారితీస్తుంది. కాబట్టి మీరు కోపంగా ఉన్నప్పుడు, ముక్కు ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత మీ నోటి ద్వారా నెమ్మదిగా గాలిని వదిలివేయండి. ఇలా చేయడం వల్ల మెదడుకు ఆక్సిజన్ అందుతుంది. దీనివల్ల కోపం వెంటనే తగ్గుతుంది.

**చల్లటి నీరు తాగాలి**

కోపాన్ని నియంత్రించడానికి మరొక ప్రభావవంతమైన మార్గం చల్లని నీరు తాగడం. కోపం వచ్చినప్పుడు ఒక గ్లాసు చల్లటి నీరు తాగాలి. చల్లటి నీరు శరీర ఉష్ణోగ్రతను, మనస్సును చల్లబరుస్తుంది. అలాగే కోపాన్ని కూడా చల్లబరుస్తుంది.

### హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు.. ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!



**మౌనంగా ఉండాలి**

కొంతమంది కోపంగా ఉన్నప్పుడు కోపంతో ఏదో ఒకటి మాట్లాడతారు. ఇలా చేయడం వల్ల అయిన వారితో ఉన్న మంచి సంబంధాలు దెబ్బతింటాయి. కాబట్టి కోపంలో తప్పుగా మాట్లాడటం కంటే కోపంగా ఉన్నప్పుడు మౌనంగా ఉండటం మంచిది. కాబట్టి మీకు కోపం వచ్చినప్పుడల్లా మౌనంగా ఉండటం అలవాటు చేసుకోండి. మౌనం మనసును ప్రశాంతపరుస్తుంది.

**అక్కడి నుంచి వెళ్లిపోవాలి**

మీరు చాలా కోపంగా ఉంటే ముందుగా లేచి ఆ ప్రదేశం నుంచి వెళ్లిపోండి. ఎందుకంటే అక్కడ ఉండటం వల్ల కోపం పెరుగుతుంది. కాబట్టి లేచి వెళ్ళిపోవాలి. ఇలా స్థలాలను మార్చడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. దీని ద్వారా, మీ కోపం కూడా చల్లబడుతుంది.

**మొబైల్ చూడండి**

మీరు మీ మొబైల్ చూడటం ద్వారా కూడా మీ కోపాన్ని నియంత్రించుకోవచ్చు. కోపం తగ్గించుకోవడానికి మీ మొబైల్‌లో ఫన్నీ వీడియోలు చూడండి. ఇది కోపాన్ని తగ్గిస్తుంది. మనస్సును తేలికపరిచి, ప్రశాంతపరుస్తుంది.

**ఇష్టమైన సంగీతాన్ని వినాలి**


కోపాన్ని నియంత్రించుకోవడానికి మరో గొప్ప మార్గం మీకు ఇష్టమైన పాటలను వినడం. ఈ సమయంలో సంగీతం వినడం చాలా మంచి మార్గం. ఇది మీ మనసును ప్రశాంతపరుస్తుంది. మానసిక స్థితిని కూడా మెరుగుపరుస్తుంది.

# ఇంట్లో ఒక చిన్న నెమలి ఈకను పెట్టుకోండి.. మీ సంపద అమాంతం పెరుగుతుంది!



ఇంట్లో నెమలి ఈకలు పెట్టవటం వల్ల ఇంటి అందాన్ని పెంచుతాయి. అయితే, చాలా మంది నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవచ్చా? లేదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వాస్తు, జ్యోతిశాస్త్ర ప్రకారం ఇంట్లో నెమలి ఈకలు ఉంటే ఏమౌతుందో తెలుసా..? వాస్తు నిపుణులు ఏం చెబుతున్నారంటే... హిందూ మతంలో నెమలి ఈకను కూడా పవిత్రమైనదిగా భావిస్తారు.. ఎందుకంటే.. దేవతలకు నెమలి ఈకలు అంటే అత్యంత ప్రియమైనవిగా చెబుతుంటారు. లక్ష్మీదేవి, వినాయకుడు, కార్తికేయుడు, ఇంద్రుడు, శ్రీ కృష్ణుడికి నెమలి ఈకలు ఎంతో ఇష్టమని నమ్ముతారు.. ఇంట్లో నెమలి ఈకలు పెట్టవటం వల్ల ఇంటి అందాన్ని పెంచుతాయి. అయితే, చాలా మంది నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవచ్చా? లేదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వాస్తు, జ్యోతిశాస్త్ర ప్రకారం ఇంట్లో నెమలి ఈకలు ఉంటే ఏమౌతుందో తెలుసా..? వాస్తు నిపుణులు ఏం చెబుతున్నారంటే చాలా మంది తమ ఇళ్లల్లో అందం కోసం నెమలి ఈకలను ఏర్పాటు చేసుకుంటూ ఉంటారు. అయితే, నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవడం వల్ల ఆ ఇంటికి ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. నెమలి ఈకలు ఇంట్లో ఉండడం వల్ల బోలెడు ప్రయోజనాలు పొందవచ్చంటున్నారు జ్యోతిష్యశాస్త్ర నిపుణులు. దీనిలో ఎంతో శక్తివంతమైన దైవీక గుణాలు ఉంటాయని చెబుతున్నారు. నెమలి ఈకలు ఇంట్లో పెట్టుకోవడం వల్ల ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని, ఇంట్లోని నెగటివ్ ఎనర్జీని దూరం చేస్తాయంటున్నారు జ్యోతిష్యశాస్త్ర నిపుణులు వాస్తు ప్రకారం, ఇంట్లోని వాస్తు లోపాలను వదిలించుకోవడానికి నెమలి ఈకలను తెల్లటి దారంతో కట్టి ఇంటి ఈశాన్య దిశలో ఉంచాలని జ్యోతిష్యశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. నెమల ఈకను ఇంట్లో గుమ్మంకు ముందు హాల్ లో ఎత్తులో పెట్టాలి. నెమలి ఈక కు ప్రతిరోజు సాంబ్రాణి పొగతో ధూపం వేయాలి. దీనిలో నెగెటివ్ ఎనర్జీని తొలగించే గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇంట్లో డబ్బు దాచుకునే చోట నెమలి ఈకలను దాచుకోవటం వల్ల ఆర్థిక శ్రేయస్సు మెరుగుపడుతుంది. అలాగే ఇంట్లో సంపద, సంతోషకర వాతావరణాన్ని సృష్టిస్తాయని, మంచి విజయ అవకాశాలను కలిగిస్తుందని జ్యోతిష్యశాస్త్ర నిపుణులు.

# ఆయుర్వేద అమృతం తిప్పతీగ..!




## ఈ జ్యూస్ ఎవరు తాగితే మంచిదంటే..

గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనిని 15 రోజులు క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ శరీరంలో జరిగే మార్పులను మీరు ఊహించలేరు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. అయితే, ఈ తిప్పతీగ జ్యూస్ ఎవరికి ఎక్కువ మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. గిలోయ్.. దీనినే తిప్పతీగా అని పిలుస్తారు.. ఆయుర్వేదంలో తిప్పతీగను అమృతంతో సమానమైనదిగా భావిస్తారు. ఇది శతాబ్దాలుగా వివిధ ఆరోగ్య సమస్యలకు అద్భుతమైన ఔషధంగా ఉపయోగించబడుతోంది. గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనిని 15 రోజులు క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ శరీరంలో జరిగే మార్పులను మీరు ఊహించలేరు. ఇది యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్, ఇమ్యునోమోడ్యులేటరీ వంటి అనేక ఔషధ గుణాలను కలిగి ఉంది. ఈ లక్షణాల కారణంగా, జ్వరం, జలుబు, దగ్గు, మధుమేహం, కీళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు వంటి వివిధ ఆరోగ్య సమస్యలను తరిమికొడుతుంది. అయితే, ఈ తిప్పతీగ జ్యూస్ ఎవరికి ఎక్కువ మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగటం వల్ల అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. డయాబెటిక్ రోగులకు తిప్పతీగ రసం ఒక వరం లాంటిది. కడుపు సంబంధిత సమస్యల నుండి బయటపడటానికి, మీరు ప్రతిరోజూ గిలోయ్ రసం తాగాలి. అంతేకాదు..చర్మంపై ముడతలు, ఫైన్ లైన్స్ సమస్య నుండి బయటపడవచ్చు.గిలోయ్ ఆకులను జ్యూస్ చేసి కొద్దిగా తేనె కలిపి తాగవచ్చు. లేదా గోరు వెచ్చని నీటిలో గిలోయ్ పౌడర్ కలుపుకుని తాగవచ్చు. గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల హార్మోన్ లెవెల్స్ బ్యాలెన్స్ చేయవచ్చు. ఆయుర్వేదంలో గిలోయ్ జ్యూస్ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. పీసీఓఎస్ సమస్యను నియంత్రించేందుకు అద్భుతంగా పనిచేస్తుంది. పీసీఓఎస్ సమస్యకు ఆయుర్వేదంలో మంచి చికిత్స ఉంది. గిలోయ్ జ్యూస్ ఇందుకు చాలా దోహదపడుతుంది. పీసీఓడీ, పీసీఓఎస్ ప్రభావం గర్భిణీ మహిళలపై పడుతుంది. జీవనశైలిలో మార్పు తీసుకొస్తే నియంత్రించవచ్చు.ముఖ్యంగా 16-35 ఏళ్ల మహిళలపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఓవరీలో క్రాంప్స్ కారణంగా ఈ సమస్య ఉత్పన్నమౌతుంది. ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలు పీసీఓడీ, పీసీఓఎస్ సమస్యను ఎదుర్కొంటుంటారు. తిప్పతీగ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. జ్వరానికి మేలు చేస్తుంది. జ్వరం, దగ్గు, జలుబును త్వరగా తగ్గేలా చేస్తుంది. తిప్పతీగ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అంతేకాదు..తిప్పతీగ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. తిప్పతీగ రసం శరీరం నుండి విషాన్ని కూడా తొలగిస్తుంది.

# రాత్రిపూట కనిపించే రక్తపోటు లక్షణాలు ఇవే.. వీటిని లైట్ తీసుకోకండి..!

రక్తపోటు అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. ఇది చాలా మందికి ఉన్న సమస్య. రక్తం బలంగా గుండె నుంచి బరువుగా నాళాల్లోకి పుంజుకోవడాన్ని రక్తపోటు అంటారు. రక్తపోటు పెరిగిపోతే గుండెపోటు, మెదడు రక్తస్రావం (బ్రెయిన్ స్ట్రోక్), మూత్రపిండ సమస్యలు వంటి తీవ్రమైన వ్యాధులు రావచ్చు. అందుకే రక్తపోటు పెరుగుదలకు సంబంధించిన కొన్ని ముఖ్య లక్షణాలు ఉంటాయి. అవి మీకు రాత్రిపూట కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలి. ఆ లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి నిద్రపోవడంలో ఇబ్బంది పడటం అనేది చాలా సాధారణమైన విషయం కాదు. నిద్ర తీసుకోవడం చాలా అవసరం. రక్తపోటు పెరిగినప్పుడు శరీరంలో ఒత్తిడి ఎక్కువగా ఉండి.. మనస్సు ప్రశాంతంగా ఉండదు. దాంతో నిద్రలో అంతరాయం కలుగుతుంది. రాత్రిపూట కనీసం 6 నుంచి 7 గంటలు నిద్ర పొందడం అవసరం. మీరు తరచుగా నిద్రలేమితో బాధపడితే.. అది రక్తపోటు పెరుగుతున్న సంకేతం కావచ్చు. రాత్రి సమయంలో తలనొప్పి ఎక్కువగా రావడం గమనించారా..? ఇది కేవలం సాధారణ తలనొప్పి కాదు.. అది తీవ్రమైన రక్తపోటు కారణంగా వస్తుండవచ్చు. తలనొప్పి చాలా తీవ్రమైనదైతే అది రక్తనాళాల్లో ఒత్తిడి ఎక్కువై గుండెకు, మెదడుకు హానికరమవుతుందని సూచిస్తుంది. ప్రతి రోజూ ఇది ఎదురవుతుంటే తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి. రాత్రిపూట చేతులు లేదా కాళ్లలో మంటగా ఉండటం, బిగుసుకుపోయినట్టు అనిపించడం కూడా రక్తపోటు పెరిగినప్పుడు కనిపించే లక్షణాలుగా ఉండొచ్చు. ఇది శరీరంలో రక్తప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల కలగవచ్చు. చర్మంలో మార్పులు కనిపించినా వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. జీవితంలో ఒత్తిడి అనేది సాధారణమే. కానీ అది ఎక్కువగా ఉంటే సమస్య. రాత్రిపూట ప్రశాంతంగా ఉండలేకపోవడం, మానసికంగా ఆందోళన చెందడం అలవాటు అయితే రక్తపోటు పెరిగే అవకాశం ఎక్కువ. ఒత్తిడి అధికంగా ఉంటే రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యంపైనా ప్రభావం చూపిస్తుంది. మీరు ఎక్కువసేపు కుర్చీలో కూర్చొని ఉన్నా లేదా శరీరం కదలకుండా చాలా సేపు గడిపినా పాదాల్లో వాపు రావడం సహజమే. కానీ ఈ వాపు రాత్రి పూట ఎక్కువగా కనిపిస్తే అది రక్తపోటు కారణంగా ఉండే అవకాశముంది. రక్తప్రసరణ బాగా జరగకపోవడం వల్ల శరీరానికి అవసరమైన రక్తం సరిగ్గా చేరక వాపు వస్తుంది. ఈ లక్షణాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఈ లక్షణాలు కనిపించినప్పుడు వాటిని చిన్నవిగా తీసుకోవడం కాదు. తప్పకుండా డాక్టర్ ను కలిసి చూపించాలి.

# బంగారం ధరలు తగ్గాయి

## ఈ రోజు తగ్గుదలతో పసిడి రేటు ఎంతకు పడిపోయిందంటే ధరలు ఇవే..



బంగారం , వెండి ధరలు సామాన్యులకు సినిమా చూపిస్తున్నాయి. ఎప్పుడు ఎలా మారుతాయో అంతు చిక్కడం లేదు. జనవరి నెలలో పతాక స్థాయికి చేరిన పసిడి ధరలు మళ్లీ తగ్గముఖం పడుతూ వచ్చాయి. మార్చి నెలలో అయితే భారీగా తగ్గాయి. అంతర్జాతీయంగా నెలకున్న ఉద్రిక్తతలు పసిడి ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇప్పట్లో యుద్ధం ముగిసే ఛాయలు కనిపించకపోవడంతో పసిడి ధరలు పెరుగుతున్నాయి. అయితే ఇరాన్ యుద్ధం వల్ల డాలర్ పుంజుకోవడంతో అనూహ్యంగా బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. పెట్టుబడిదారులు డాలర్ ఆధారిత ఆస్తుల వైపు తమ పెట్టుబడులను మళ్లించడంతో పసిడి ధరలు తగ్గాయి. ఈ రోజు విషయానికొస్తే ధరలు తగ్గముఖం పట్టాయని చెప్పవచ్చు.ఏప్రిల్ 2, గురువారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము +ధర రూ.153 తగ్గి రూ.15,142 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.140 తగ్గి రూ.13,880 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.114 తగ్గి రూ.11,357 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ. 15,300 తగ్గి రూ.15,14,200 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.14,000 తగ్గి రూ. 13,88,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.11,400 తగ్గి రూ.11,35,700 వద్ద ట్రేడ్ అవుతోంది.హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1530 తగ్గి రూ.1,51,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1400 తగ్గి రూ.1,38,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,140 తగ్గి రూ.1,13,570 గా నమోదైంది.విజయవాడ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1530 తగ్గి రూ.1,51,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1400 తగ్గి రూ.1,38,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,140 తగ్గి రూ.1,13,570 గా నమోదైంది.చెన్నైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,52,180 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,39,500 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,16,350 గా నమోదైంది.బంగారం ధరల పెరుగుదలపై గోల్డ్‌మన్ సాచ్స్ కీలక సూచన.. ముందు ముందు పసిడి రేట్లు ఎలా ఉండబోతున్నాయంటే.. బంగారం ధరల పెరుగుదలపై గోల్డ్‌మన్ సాచ్స్ కీలక సూచన.. ముందు ముందు పసిడి రేట్లు ఎలా ఉండబోతున్నాయంటే..ముంబై నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1530 తగ్గి రూ.1,51,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1400 తగ్గి రూ.1,38,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,140 తగ్గి రూ.1,13,570 గా నమోదైంది.ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,51,570 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,38,950 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,13,720 గా నమోదైంది.ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,51,470 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల ధర రూ.1,38,850 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,13,620 గా నమోదైంది.మీ ఏరియాలో బంగారం ధరలు తెలుసుకోవాలనుకుంటే ఈ లింక్ మీద క్లిక్ చేసి తెలుసుకోవచ్చు బెంగళూరు నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1530 తగ్గి రూ.1,51,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1400 తగ్గి రూ.1,38,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,140 తగ్గి రూ.1,13,570 గా నమోదైంది.కలకత్తా నగరంలో ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1530 తగ్గి రూ.1,51,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1400 తగ్గి రూ.1,38,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,140 తగ్గి రూ.1,13,570 గా నమోదైంది.విశాఖ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1530 తగ్గి రూ.1,51,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1400 తగ్గి రూ.1,38,800 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,140 తగ్గి రూ.1,13,570 గా నమోదైంది.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# హార్ముజ్ జలసంధిపై ట్రంప్ కీలక ప్రకటన

## చమురును అమెరికా నుండే కొనుగోలు చేయాలని ఆదేశాలు



ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయ యవనికపై అత్యంత సంచలనాత్మక అంశంగా మారిన ఇరాన్-అమెరికా యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. గురువారం నాడు దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ఇప్పుడు ముగింపు దశకు చేరుకుందని.. అమెరికా తన లక్ష్యాలను సాధించడంలో సఫలీకృతమైందని పేర్కొన్నారు.ఐదవ వారంలో కొనసాగుతున్న ఈ సంఘర్షణ ప్రజల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్న నేపథ్యంలో.. రాబోయే రెండు మూడు వారాల్లో యుద్ధం పూర్తిగా ముగుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ తక్కువ కాల వ్యవధిలోనే ఇరాన్‌ను కోలుకోలేని విధంగా దెబ్బతీస్తామని, వారిని తిరిగి రాతియుగానికి పంపిస్తామంటూ తనదైన శైలిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఓటర్ల ఆమోద రేటింగ్‌లు తగ్గుతున్న తరుణంలో, అమెరికన్ల భద్రతే తన ప్రాధాన్యతని చాటుతూనే, ఈ యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు ఎలాంటి ముప్పు లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారుచమురు సంక్షోభం గురించి ప్రస్తావిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదలకు ఇరాన్ అనుసరిస్తున్న దుర్మార్గపు విధానాలే కారణమని విమర్శించారు. ముఖ్యంగా హార్ముజ్ జలసంధిని అడ్డుకోవడం ద్వారా ఇరాన్ అంతర్జాతీయ వాణిజ్యానికి విఘాతం కలిగిస్తోందని మండిపడ్డారు. ఇంధన కొరతతో బాధపడుతున్న దేశాలు ఇరాన్ వైపు చూడకుండా నేరుగా అమెరికా నుండే చమురు కొనుగోలు చేయాలని లేదా జలసంధికి వెళ్లి స్వేచ్ఛగా తీసుకోవాలని ఆయన సూచించారు.అమెరికా వద్ద 'డ్రిల్, బేబీ, డ్రిల్' కార్యక్రమం ద్వారా పుష్కలమైన గ్యాస్ నిల్వలు ఉన్నాయని.. తమ కాళ్ల కింద ఉన్న సహజ వనరులతో శక్తి రంగంలో అమెరికా అగ్రగామిగా ఉందని గుర్తుచేశారు. ఇటీవల పెరిగిన పెట్రోల్ ధరలు కేవలం తాత్కాలికమేనని, ఇరాన్ చేస్తున్న ఉగ్రవాద చర్యల వల్లే ఈ అస్థిరత ఏర్పడిందని ఆయన వివరించారు.పెట్టుబడిదారుల కొంపలు ముంచుతున్న ట్రంప్.. కుప్పకూలిన స్టాక్ మార్కెట్.. ఎంతలా అంటే..పెట్టుబడిదారుల కొంపలు ముంచుతున్న ట్రంప్.. కుప్పకూలిన స్టాక్ మార్కెట్.. ఎంతలా అంటే..ఇరాన్ అణ్వాయుధ సంపాదనను అడ్డుకోవడమే 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ప్రధాన ఉద్దేశమని ట్రంప్ స్పష్టం చేశారు. గత 47 ఏళ్లుగా ఇరాన్ ప్రభుత్వం అమెరికా - ఇజ్రాయెల్‌లకు వ్యతిరేకంగా చేస్తున్న నినాదాలను, సాగిస్తున్న దాడులను ఆయన ఏకరువు పెట్టారు. 1983 నాటి బీరుట్ బాంబు దాడి నుండి నేటి అక్టోబర్ 7 నాటి రక్తపాత దురాగతాల వరకు అన్నింటి వెనుక ఇరాన్ ఏజెంట్లు ఉన్నారని ఆరోపించారు.ఇరాన్‌ను ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశాలలో ఒకటిగా అభివర్ణిస్తూనే, అణ్వాయుధాల విషయంలో ఆ దేశాన్ని ఎన్నటికీ విశ్వసించలేమని తేల్చి చెప్పారు. అణ్వాయుధ ఇరాన్ అనే 'క్యాన్సర్'ను వదిలించుకోవడానికి అమెరికా ఆర్థికంగా, సైనికంగా ఇంతకంటే మెరుగ్గా ఎప్పుడూ లేదని, తమ బలమైన ఆర్థిక వ్యవస్థ ఈ యుద్ధం వల్ల కలిగే చిన్నపాటి కుదుపులను సులభంగా ఎదుర్కొంటుందని పేర్కొన్నారు.ఏదేమైనా ట్రంప్ ప్రసంగం యుద్ధం పట్ల అమెరికన్లలో ఉన్న వ్యతిరేకతను తగ్గించే ప్రయత్నంలా కనిపిస్తోంది. యుద్ధం పరిమితమైనదని, త్వరలోనే ముగిసిపోతుందని చెప్పడం ద్వారా ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించే ప్రయత్నం చేశారు. ఇరాన్ పురోగతిని అడ్డుకుంటూనే, ప్రపంచ భద్రత స్వేచ్ఛా ప్రపంచం కోసం ఈ చర్య అత్యవసరమని ఆయన గట్టిగా వాదించారు. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ద్వారా ఇరాన్ ముప్పును శాశ్వతంగా తొలగిస్తామని ట్రంప్ తన ప్రసంగాన్ని ముగించారు.

# బెంగళూరు హౌసింగ్ మార్కెట్ ఢమాల్



## ఒరాకిల్ లేఆఫ్స్ దెబ్బకు ఉద్యోగులు విలవిల

టెక్ దిగ్గజం ఒరాకిల్ సంస్థలో చోటుచేసుకుంటున్న భారీ ఉద్యోగాల కోతలు కేవలం ఐటీ రంగానికే పరిమితం కాకుండా.. బెంగళూరులోని రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. గత రెండు దశాబ్దాలుగా ఐటీ నిపుణుల స్థిరమైన ఆదాయం, పెరుగుతున్న జీతాల ప్రాతిపదికన వృద్ధి చెందిన నగర స్థిరాస్తి రంగం, ఇప్పుడు అనిశ్చితిలో పడింది. ఒరాకిల్ ఇప్పటికే భారతదేశంలో సుమారు 12 వేల మంది ఉద్యోగులను తొలగించగా.. రాబోయే నెల రోజుల్లో మరో విడత తొలగింపులు ఉంటాయన్న వార్తలు టెక్ నిపుణులలో ఆందోళనను పెంచుతున్నాయి. ఈ ఆకస్మిక పరిణామాలు గృహ కొనుగోలు దారుల ప్రవర్తనలో స్పష్టమైన మార్పుకు దారితీశాయి .బెంగళూరులోని ప్రధాన గృహ కొనుగోలు దారులైన ఐటీ ఉద్యోగులు ఇప్పుడు ఖరీదైన ఆస్తుల విషయంలో వెనక్కి తగ్గుతున్నారు. కొందరు ఇల్లు కొనాలనే నిర్ణయాన్ని పూర్తిగా వాయిదా వేస్తుండగా.. మరికొందరు తమ ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి తక్కువ ధరలో లభించే నివాసాల వైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల మార్కెట్‌లో డిమాండ్ పూర్తిగా పడిపోకపోయినా.. విక్రయాల వేగం మందగించే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా నగరంలో ఉద్యోగాలు కోల్పోయిన వారు ఇప్పటికే ఉన్న ఈఎంఐలు చెల్లించడానికి ఇబ్బంది పడుతుండగా.. ప్రస్తుతానికి ఉద్యోగాల్లో ఉన్నవారు భవిష్యత్తులో తమ పరిస్థితి ఏమవుతుందోనన్న భయంతో ఖర్చుల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు.భారతదేశ ఐటీ సేవల రంగంలో చోటుచేసుకుంటున్న ఈ మందగమనానికి కృత్రిమ మేధ ప్రధాన కారణంగా మారుతోంది. గతంలో ఏటా 15 శాతం వృద్ధిని నమోదు చేసిన ఈ రంగం, ఇప్పుడు కేవలం 5-6 శాతానికి పరిమితమైంది. ఆటోమేషన్ వల్ల రాబోయే కొద్ది సంవత్సరాల్లో ఐటీ, కాల్ సెంటర్ ఉద్యోగాల్లో 20 శాతం వరకు కోత పడొచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ మార్పుల వల్ల ఐటీ సంస్థలు మానవ శ్రమపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటున్నాయి. ఇది నేరుగా ఉపాధి అవకాశాలను, తద్వారా రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను దెబ్బతీస్తోంది.ఇన్నాళ్లూ రోబోలా బతికా.. ఇప్పుడు ఫ్రీ! వైరల్ అవుతున్న బెంగళూరు టెక్కీ స్టోరీ! ఇన్నాళ్లూ రోబోలా బతికా.. ఇప్పుడు ఫ్రీ! వైరల్ అవుతున్న బెంగళూరు టెక్కీ స్టోరీ!ఆర్థిక మార్కెట్లు కూడా ఈ ప్రతికూల పరిస్థితులను ఇప్పటికే గుర్తించాయి. దీని ఫలితంగా నిఫ్టీ ఐటీ సూచీ గణనీయంగా క్షీణించింది. ఒకవేళ ఏఐ స్వీకరణ మరింత వేగవంతమైతే, 2028 నాటికి ఐటీ ఎగుమతులు కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో టెక్ ఆదాయాలతో నేరుగా సంబంధం ఉన్న రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై పరోక్ష ప్రభావాలు మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. మొత్తంమీద, ఒరాకిల్ వంటి సంస్థల నిర్ణయాలు బెంగళూరుతో పాటు హైదరాబాద్, పూణే వంటి ఐటీ ఆధారిత నగరాల భవిష్యత్తుపై పెద్ద ప్రశ్నార్థకాన్ని మిగిల్చాయి.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఫాస్టాగ్ వాడుతున్నారా

## ఏప్రిల్ నుండి అమల్లోకి రానున్న కొత్త రూల్స్ ఇవే!




భారతదేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక సమాచారాన్ని అందించింది. ఏప్రిల్ 1, 2026 నుండి దేశంలోని అన్ని టోల్ ప్లాజాలు పూర్తిగా డిజిటల్ మయం కానున్నాయి. అంటే, ఇకపై టోల్ గేట్ల వద్ద నగదు రూపంలో ఫీజు చెల్లించే సదుపాయం ఉండదు. కేవలం ఫాస్టాగ్ ద్వారా మాత్రమే చెల్లింపులు చేయాల్సి ఉంటుంది.నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా టోల్ వసూలు ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి , పారదర్శకతను పెంచడానికి ఈ నిర్ణయం తీసుకుంది. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు గంటల తరబడి క్యూలో నిలబడటం వల్ల ఇంధనం వృథా అవ్వడమే కాకుండా, కాలుష్యం కూడా పెరుగుతోంది. ఈ కొత్త డిజిటల్ సిస్టమ్ వల్ల వాహనాలు త్వరగా టోల్ గేట్లను దాటే అవకాశం ఉంటుంది, తద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది.నగదు లేకపోతే పరిస్థితి ఏంటి ఇప్పటివరకు టోల్ ప్లాజాల వద్ద కనీసం ఒక 'క్యాష్ లేన్' అందుబాటులో ఉండేది. కానీ ఏప్రిల్ 1 నుండి ఆ లేన్‌ను కూడా తొలగించనున్నారు. ఒకవేళ మీ వాహనానికి ఫాస్టాగ్ లేకపోయినా లేదా అందులో బ్యాలెన్స్ లేకపోయినా, మీరు అక్కడ ఉన్న్రు= కోడ్ ను స్కాన్ చేసి యూపీఐ ద్వారా వెంటనే పేమెంట్ చేయాల్సి ఉంటుంది. అయితే, కొన్ని ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యల వల్ల యూపీఐ పేమెంట్స్ ఫెయిల్ అయ్యే అవకాశం ఉంది. అటువంటి సమయాల్లో వాహనదారులకు జరిమానా విధించడమే కాకుండా, టోల్ దాటడానికి అనుమతి నిరాకరించే అవకాశం కూడా ఉంది.ఫాస్టాగ్ వాడేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలుప్రయాణానికి ముందే మీ ఫాస్టాగ్ వాలెట్ లో తగినంత బ్యాలెన్స్ ఉందో లేదో సరిచూసుకోవాలి. ఎన్‌హెచ్‌ఏఐ నిబంధనల ప్రకారం, 'బ్లాక్ లిస్ట్' లో ఉన్న లేదా ఇనాక్టివ్ గా ఉన్న ఫాస్టాగ్‌లతో టోల్ ప్లాజాలోకి ప్రవేశిస్తే రెట్టింపు టోల్ ఫీజును జరిమానాగా చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి, మీ ఫాస్టాగ్ కేవైసీ పూర్తి అయ్యిందో లేదో ముందే చెక్ చేసుకోవడం ఉత్తమం.స్మార్ట్ ట్రావెల్ కోసం టిప్స్ఆటో టాప్ - అప్: మీ ఫాస్టాగ్ ను బ్యాంక్ అకౌంట్‌తో లింక్ చేసి ఆటో టాప్ - అప్ ఆప్షన్ ఎంచుకోండి. దీనివల్ల బ్యాలెన్స్ అయిపోతుందనే భయం ఉండదు.యూపీఐ బ్యాకప్: అత్యవసర సమయాల్లో వాడుకోవడానికి మీ ఫోన్‌లో ఫోన్‌పే, జీపే లేదా భీమ్ వంటి యూపీఐ యాప్స్‌ను సిద్ధంగా ఉంచుకోండి.మై ఫాస్టాగ్ యాప్: మీ టోల్ లావాదేవీలను ట్రాక్ చేయడానికి ఎప్పటికప్పుడు యాప్‌ను తనిఖీ చేస్తూ ఉండండి.డిజిటల్ చెల్లింపుల వైపు సాగుతున్న ఈ ప్రయాణం వల్ల హైవేలపై ట్రాఫిక్ జామ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. కాబట్టి, ప్రయాణీకులు ఇబ్బంది పడకుండా ముందే తమ వాహనాలకు యాక్టివ్ ఫాస్టాగ్ ఉండేలా చూసుకోవాలి.

# ఇరాన్ యుద్ధంలో కొత్త మలుపు


## సైబర్ దాడులను మొదలు పెట్టిన టెహ్రాన్.. బలయిన అమెజాన్..




అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఇప్పుడు డిజిటల్ యుద్ధ క్షేత్రానికి మళ్లాయి. బహ్రెయిన్‌లోని ప్రముఖ టెలికాం సంస్థ లక్ష్యంగా ఇరాన్ చేసిన సైబరాబాద్ దాడి అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టిస్తోంది.ఇరాన్ మద్దతు ఉన్న సైబర్ గ్రూపులు బహ్రెయిన్‌కు చెందిన అగ్రశ్రేణి టెలికమ్యూనికేషన్ కంపెనీపై దాడి చేశాయి.ఈ కంపెనీ కేవలం బహ్రెయిన్‌కే పరిమితం కాకుండా, అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం 'అమెజాన్ వెబ్ సర్వీసెస్' కు ఆతిథ్యం ఇస్తుండటం గమనార్హం. అమెరికాకు చెందిన ఒక ప్రముఖ టెక్ కంపెనీ మౌలిక సదుపాయాలపై ఇరాన్ నేరుగా చేసిన మొదటి సైబర్ దాడిగా దీనిని నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ దాడి కారణంగా బహ్రెయిన్‌లోని డిజిటల్ నెట్‌వర్క్‌లు, అమెజాన్ సర్వీసులకు అంతరాయం కలిగింది.గత కొన్ని వారాలుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామని హెచ్చరిస్తున్న తరుణంలో, ఈ సైబర్ దాడితో తన ప్రతీకారాన్ని తీర్చుకున్నట్లు కనిపిస్తోంది. భౌతిక దాడుల కంటే సైబర్ దాడులు తక్కువ ఖర్చుతో కూడుకున్నవని, అదే సమయంలో ప్రత్యర్థి దేశాల ఆర్థిక, సాంకేతిక వ్యవస్థలను కుప్పకూల్చడానికి ఇవి శక్తివంతమైన ఆయుధాలని ఇరాన్ భావిస్తోంది. ముఖ్యంగా అమెరికా క్లౌడ్ సేవలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్ టెక్ కంపెనీలకు ఇరాన్ ఒక గట్టి హెచ్చరికను పంపింది.ఇరాన్ కథను వచ్చే వారంలో ముగిస్తాం.. ట్రంప్ సంచలన ప్రకటన.. బెదిరింపులపై ఇరాన్ ఏమందంటే..ఇరాన్ కథను వచ్చే వారంలో ముగిస్తాం.. ట్రంప్ సంచలన ప్రకటన.. బెదిరింపులపై ఇరాన్ ఏమందంటే..మధ్యప్రాచ్యంలో అమెరికాకు బహ్రెయిన్ అత్యంత సన్నిహిత మిత్రదేశం. అమెరికా నౌకాదళానికి చెందిన ఐదవ నౌకాదళం (ఃష్ట్ర ఖీఫ్రీవవ్) ప్రధాన కార్యాలయం ఇక్కడే ఉంది. అంతేకాకుండా, అబ్రహం ఒప్పందాల తర్వాత ఇజ్రాయెల్‌తో సంబంధాలను మెరుగుపరుచుకున్న గల్ఫ్ దేశాలలో బహ్రెయిన్ ఒకటి. ఈ నేపథ్యంలో, బహ్రెయిన్ యొక్క టెక్ మౌలిక సదుపాయాలను దెబ్బతీయడం ద్వారా అటు అమెరికాను, ఇటు గల్ఫ్ దేశాలను ఇరాన్ హెచ్చరిస్తోంది.ఈ సైబర్ దాడి వార్త బయటకు వచ్చిన వెంటనే అంతర్జాతీయ టెక్ మార్కెట్లలో ఆందోళన మొదలైంది. అమెజాన్ వంటి దిగ్గజ సంస్థల భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం ఇరాన్‌పై సైనిక చర్యను ముమ్మరం చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో, ఈ తాజా సైబర్ దాడి అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. రాబోయే రెండు మూడు వారాల్లో ఇరాన్‌పై అమెరికా చేపట్టబోయే ఆపరేషన్‌లో భాగంగా ఈ సైబర్ బెదిరింపులను ఎదుర్కోవడానికి ప్రత్యేక సైబర్ సెక్యూరిటీ బలగాలను రంగంలోకి దించే అవకాశం ఉంది.ఈ దాడి కేవలం ఒక ఆరంభం మాత్రమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవేళ ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష యుద్ధం మొదలైతే, అది కేవలం సరిహద్దులకే పరిమితం కాకుండా సాఫ్ట్‌వేర్, విద్యుత్ గ్రిడ్లు మరియు బ్యాంకింగ్ వ్యవస్థల వరకు విస్తరిస్తుంది. అమెరికా తన సైనిక లక్ష్యాలను పూర్తి చేయడానికి దగ్గరలో ఉన్నానని చెబుతున్న వేళ, ఇరాన్ తన సైబర్ సామర్థ్యంతో అమెరికా ప్రయోజనాలను దెబ్బతీయడానికి సిద్ధమవుతోంది. చమురు సరఫరా మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే ఒత్తిడిలో ఉండగా, ఇటువంటి డిజిటల్ దాడులు పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తాయి.ఏదేమైనా బహ్రెయిన్ టెలికాం, అమెజాన్ సర్వీసులపై జరిగిన ఈ దాడి, ఆధునిక యుద్ధం కేవలం క్షిపణులతోనే కాదు, కంప్యూటర్ కోడ్లతో కూడా జరుగుతుందని మరోసారి నిరూపించింది. రాబోయే రోజుల్లో అమెరికా తన వ్యూహాన్ని మార్చుకుని ఇరాన్ సైబర్ విభాగాలపై కూడా దాడులు చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

# ఇరాన్ కథను వచ్చే వారంలో ముగిస్తాం

## ట్రంప్ సంచలన ప్రకటన.. బెదిరింపులపై ఇరాన్ ఏమందంటే



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం వైట్ హౌస్ వేదికగా చేసిన ప్రకటన మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలను మరింత పెంచింది. ఇరాన్ అణ్వాయుధాన్ని సాధించకుండా నిరోధించడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన ట్రంప్.. రాబోయే రెండు మూడు వారాల్లో ఇరాన్‌పై సైనిక చర్యను అత్యంత తీవ్రస్థాయికి తీసుకెళ్తామని హెచ్చరించారు.ఒకవేళ టెహ్రాన్ ప్రభుత్వం చర్చలకు ముందుకు రాకపోయినా లేదా ప్రతిపాదిత ఒప్పందాన్ని అంగీకరించకపోయినా, ఆ దేశ విద్యుత్ మౌలిక సదుపాయాలపై ఏకకాలంలో దాడులు చేస్తామని, తద్వారా ఇరాన్‌ను తిరిగి రాతియుగానికి పంపిస్తామని ఆయన చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ సమాజాన్ని ఉలిక్కిపడేలా చేశాయి. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి.

## అందాలతో కట్టిపడేస్తున్న హీరోయిన్

నటన కంటే అందాలతో ఎక్కువ శాతం ప్రేక్షకులను అలరించిన బ్యూటీలలో నిధి అగర్వాల్ ఒకరు. ఈమె 'సవ్యసాచి' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అయింది. ఆ తర్వాత 'మిస్టర్ మజ్ను'లో మెరిసింది. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఈ హీరోయిన్‌కు మొదటి విజయం ఇస్మార్ట్ శంకర్ ద్వారా దక్కింది. ఇందులో తన నటనతో పాటు గ్లామర్‌తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. దాంతో ఈ మూవీ తర్వాత ఈమెకు వరుసగా తెలుగు క్రేజీ చిత్రాల్లో అవకాశాలు రావడం ప్రారంభమైంది. ఇప్పటివరకు ఈమె అనేక చిత్రాల్లో నటించినా, భారీ విజయాలు మాత్రం పెద్దగా అందుకోలేకపోయింది. కొంతకాలం క్రితం ఈమె ప్రభాస్ హీరోగా రూపొందిన 'రాజా సాబ్' చిత్రం ద్వారా ప్రేక్షకులను పలకరించింది. భారీ అంచనాల నడుమ సంక్రాంతికి విడుదలైన ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఇకపోతే, ఈ బ్యూటీ తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో హాట్ లుక్‌లో ఉన్న కొన్ని ఫోటోలను పోస్ట్ చేసింది. అందులో ఈమె మెరిసే లేత బంగారు రంగు స్లీవ్‌లెస్ గౌను ధరించింది. ఆ డ్రెస్‌పై ఉన్న చెంకీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే నల్లటి కురులు ఈమె అందాన్ని మరింత హైలైట్ చేశాయి. ఈ ఫోటోలలో ఈమె తన అందాన్ని మరింత హైలైట్ చేసేలా స్టైలిష్ స్టిల్స్ ఇచ్చింది. ముఖ్యంగా ఎద అందాలు ఫోకస్ అయ్యేలా ఈ నటి ఫోటోలకి పోజులు సోషల్ ఇవ్వడంతో ఈ పిక్స్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## ప్రశాంతమైన జీవితం కోసం ఈ ఎనిమిది రూల్స్ తప్పవు

స్టార్ బ్యూటీ సమంత తాజాగా తన మార్నింగ్ రొటీన్‌ను అభిమానులతో పంచుకుంది. 'పవర్ మార్నింగ్' అనేది తన జీవితాన్ని ఎంతగానో మార్చిందని చెప్పుకొస్తూ.. 'ఉదయం ప్రశాంతంగా మొదలైతే మిగిలిన రోజంతా ఉత్సాహంగా ఉంటుందని నమ్ముతా. ఇప్పటివరకూ ఎన్నో మార్నింగ్ రొటీన్స్‌ను ఫాలో అయ్యా. చివరకు ఒక సులభతరమైన ఫార్ములాకు అలవాటు పడ్డా. అది ఉపయోగపడింది. అదే నా పవర్ మార్నింగ్. నిద్రలేచే సమయానికి ఒత్తిడికి గురి చేసే హార్మోన్లు ఎక్కువ స్థాయిలో ఉంటాయి. ఇది ఎవరికైనా సాధారణం. కాబట్టి, నిద్ర లేచిన వెంటనే మనం ఏం చేస్తున్నామనేది ముఖ్యం. చాలామంది ఫోన్లు పట్టుకుంటారు. మెయిల్స్ చూడటం, వర్క్ గురించి ఆలోచిస్తారు. దీనివల్ల ఉదయాన్నే మరింత ఒత్తిడికి గురవుతారు.. కానీ ప్రశాంతమైన జీవనం కోసం ఈ ఎనిమిది రూల్స్ ఫాలో అవ్వాలి. నిద్ర లేచిన తర్వాత ఒక గంట పాటు ఫోన్ వాడకపోవడం, ఐదు నిమిషాలు ధ్యానం, సూర్యరశ్మి తగిలేలా కూర్చోవడం, గోరువెచ్చటి నీళ్లలో పసుపు, నిమ్మరసం కలిపి తాగడం, ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్, 11 గంటలలోపే వర్కౌట్లు చేయాలి. ఆ రోజు ఏం సాధించాలనుకుంటున్నామనేది నిర్ణయించుకుని ఒక పుస్తకంలో రాసుకోవాలన్నారు. జీవితంలో మార్పు కావాలనుకునేవారు 21 రోజులపాటు దీనిని ఫాలో అవ్వండి' అంటూ తెలిపింది.



## మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్..

నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో 'ఔఃఐ111' చిత్రంతో బిజీగా ఉన్నాడు. ప్రజెంట్ ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతుండగా.. బాలయ్య మరో రెండు ప్రాజెక్టులు లైన్‌లో పెట్టినట్లు టాక్. ఇప్పటికే టాలీవుడ్ యువ దర్శకుడు వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో ఓ సినిమా ఓకే చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్నట్లు టాక్. అయితే.. ఈ ప్రాజెక్టుపై ఇప్పటి వరకు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాకపోగా.. ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్టుపై ఊహాగణాలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు నిర్మాత సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్‌లో, దర్శకుడు విజయ్ కనకమేడలతో మరో సినిమా చేయడానికి బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ కొత్త ప్రాజెక్ట్ వచ్చే ఏడాది ప్రారంభంలో మొదలయ్యే అవకాశముండగా, అధికారిక ప్రకటన త్వరలో రానుందని ఫిలిమ్ వర్గాల నుంచి వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు వైరల్ అవుతుండగా.. అనౌన్స్‌మెంట్ కోసం వెయిటింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు.



## బ్లాక్ బస్టర్ సీక్వెల్‌పై క్రేజీ అప్డేట్



'చాంపియన్' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన మలయాళ కుట్టి అనస్వర రాజన్.. మొదటి చిత్రంతోనే మంచి మార్కులు కొట్టేసింది. రోషన్ మేక హీరోగా నటించిన ఈ చిత్రంలో అనస్వర నటనకు, డ్యాన్స్‌కు విమర్శకుల ప్రశంసలు అందాయి.ఇప్పుడు ఈ అమ్మడు తన కెరీర్‌లో మరో బ్లాక్ బస్టర్ చిత్రం సీక్వెల్‌తో రాబోతున్నది. సౌత్ ఇండియాలో ఒకప్పుడు సంచలన విజయం సాధించిన '7/ఉ బృందావన్ కాలనీ' చిత్రానికి సీక్వెల్‌గా '7/ఉ బృందావన్ కాలనీ 2' తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఈ ప్రెస్టేజియస్ చిత్రానికి సెన్సేషనల్ డైరెక్టర్ సెల్వారాఘవన్ దర్శకత్వం వహిస్తున్నాడు. దాదాపు రెండు దశాబ్దాల విరామం తర్వాత ఈ ప్రేమకథకు కొనసాగింపుగా వస్తున్న ఈ మూవీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ వచ్చింది. ఈ మేరకు ఫిలిమ్ నగర్ నుంచి అందుకున్న సమాచారం ప్రకారం.. 7/ఉ బృందావన్ కాలనీ 2 చిత్రానికి సంబంధించిన షూట్ 80% కంప్లీట్ కాగా.. దీనికి ఈ సమ్మర్ స్పెషల్‌గా జులైలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నరట మేకర్స్. దీనిపై త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశం ఉంది. కాగా.. మొదటి భాగంలో హీరోగా నటించిన రవికృష్ణనే ఈ సీక్వెల్‌లో కూడా హీరోగా నటిస్తున్నాడు.



## 'వాల్మీకి రామాయణం' నుంచి క్రేజీ అప్‌డేట్.. హనుమాన్ జయంతి స్పెషల్ పోస్టర్ రిలీజ్!

హనుమాన్ జయంతి సందర్భంగా పలు సినిమా అప్‌డేట్స్ వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న 'రామాయణ్' నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. అయితే ఇదే కాకుండా బాలీవుడ్ నుంచి మరో రామాయణ్ సినిమా తెరకెక్కుతుంది. 'వాల్మీకి రామాయణం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. నేడు హనుమాన్ జయంతి కానుకగా సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. గత నెలలో శ్రీరామనవమి సందర్భంగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కేవలం శ్రీరాముడి పాదాలను మాత్రమే చూపించి సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్ర బృందం, తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో శ్రీరాముడి పట్ల హనుమంతుడికి ఉన్న అచంచలమైన భక్తి, వినయాన్ని ఎంతో అద్భుతంగా ఆవిష్కరించింది. ఈ పోస్టర్ చూస్తే రామాయణాన్ని సాంస్కృతిక విలువలకి అద్దం పట్టేలా తెరకెక్కిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ చిత్ర విశేషాల్లోకి వెళితే, జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ దర్శకురాలు భావనా తల్వార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అలాగే భారతీయ సినిమాలోని దిగ్గజాలు ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తున్నారు. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ సాబు సిరిల్, సినిమాటోగ్రాఫర్ వినోద్ ప్రధాన్ మరియు ఆస్కార్ గ్రహీత, సౌండ్ డిజైనర్ రసూల్ పూకుట్టి వంటి ప్రముఖులు ఈ సాంకేతిక బృందంలో ఉన్నారు. ఆనంద్ నీలకంఠన్ మరియు చంద్రప్రకాష్ ద్వివేది ఈ చిత్రానికి కథను అందిస్తుండగా.. ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.